RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 121 పేజీలు - 08 ఆదివారం 29 మార్చి 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## మూసీని అడ్డుకుంటే
# శివతాండవమే..

ప్రజలే అడ్డుకున్న వారికి బుద్ధి చెబుతారు

మూసీ కాలుష్యాన్ని నిర్మూలనే మా లక్ష్యం

దేవుడు మాకిచ్చిన అవకాశంగా చూస్తున్నాం

మంచిరేవులలో ఓంకారేశ్వరాలయ శంకుస్థాపనలో సిఎం రేవంత్



**తొలి అక్షరం/రంగారెడ్డి,మార్చి28:** రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకోవడం సరికాదని, ఆరు నూరైనా.. అక్కడి సూర్యుడు ఇక్కడ ఉదయించినా ఈ ప్రాజెక్టు ఆగదని తేల్చి చెప్పారు. శనివారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మంచిరేవుల వద్ద ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అలాగే చేవెళ్లలోని ఎంకేపల్లి వద్ద ఆధునిక గోశాలకూ ఆయన శంకుస్థాపన చేశారు. కుటుంబసమేతంగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఏర్పాటు చేసిన సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. మంచిరేవుల ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం. రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకోవడం ఏ సంస్కృతి అంటూ ప్రశ్నించారు.. హైదరాబాద్ మిగతా2లో...

## అందుబాటులోకి మరో అంతర్జాతీయ
# విమానాశ్రయం

నొయిడా జేవర్‌లో దేశంలోనే అతిపెద్ద విమనాశ్రాయం

ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ

నోయిడా మూఢనమ్మకాన్ని చెరిపేసామని వ్యాఖ్య

పశ్చిమాసియా యుద్ధ ప్రభావం పడకుండా చర్యలు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మార్చి28:** మరో అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చింది. జెవర్‌లో నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారు. ఈసందర్భంగా మోడీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు రాజకీయ నేతలు వదిలేసిన ఈ ప్రాంతమే.. ఇప్పుడు ప్రపంచస్థాయి నేతలను ఆహ్వానించేందుకు సిద్ధంగా ఉంది. నేడు దేశానికి గర్వకారణంగా నిలిచిందని మోదీ పేర్కొన్నారు. విపక్ష సమాజ్‌వాదీ పార్టీపై విమర్శలు చేశారు. ఆ పార్టీ నేతలు తమ మూఢనమ్మకాలు, పిరికితనంతో నోయిడాను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నవారు నోయిడాలో పర్యటిస్తే అది వారికి అపశకునంగా మారుతుందనే నమ్మకం ఎంతోకాలంగా ప్రచారంలో ఉంది. దానిని మిగతా2లో...

## కంచె చేను మేసినట్లుగా ఉంది

మంత్రి కంపెనీ అక్రమాలను పట్టించుకోరా

నగరం నడిబొడ్డున అక్రమ మైనింగ్ జరుగుతోంది

మైనింగ్ వ్యవహారంలో హౌజ్ కమిటీకి హరీష్ రావు డిమాండ్

హరీష్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క




## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక్కటే రాజధాని..
# అది అమరావతి

గతంలో మూడు రాజధానుల పేరిట వైసిపి నాటకాలు

భూములు ఇచ్చిన రైతులను కేసులో హింసించారు

బలమైన నాయకుడు చంద్రబాబు వల్లనే అభివృద్ధి సాధ్యం

అందుకే కూటమి కట్టి ఎన్నికల్లో పోటీ చేశాం

అసెంబ్లీలో డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్



**తొలి అక్షరం/అమరావతి,మార్చి28:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక్కటే రాజధాని ఉందని, అది అమరావతి మాత్రమేనని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. చంద్రబాబులాంటి వ్యక్తి చేతిలో ఏపీ ఉంటేనే అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాజధాని కోసం మిగతా2లో...




## చిన్నారులకు పౌష్టికాహారం
# తొలిముద్ద

- పథకాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి
- అంగన్‌వాడీలకు సొంత భవనాలు నిర్మిస్తామని హామీ
- అంగన్‌వాడీలకు సెల్‌ఫోన్లు అందచేత

## వైభవంగా శ్రీసీతరామ పట్టాభిషేకం

- వేడుకలో పాల్గొన్న గవర్నర్ శుక్లా




## తెలంగాణలో క్రీడా స్ఫూర్తికి చర్యలు

గత పదేళ్లలో క్రీడలను పట్టించుకోని ప్రభుత్వం

ఎల్బీ స్టేడియంలో క్రీడలను ప్రారంభించిన సిఎం



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి28:** ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రజాప్రతినిధుల స్పోర్ట్స్, కల్చరల్ మీట్‌ను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు మంచి క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. తమ కేబినెట్‌లోనూ మంచి క్రీడాకారులు ఉన్నారన్నారు. ప్రజా జీవితంలో ఉన్నవారికి క్రీడలు ఓ ఉపశమనం అని సీఎం చెప్పుకొచ్చారు. తెలంగాణ ఒకప్పుడు క్రీడల రాజధానిగా ఉండేది. కానీ ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత క్రీడా స్ఫూర్తి కనుమరుగైందన్నారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. 'యువతను డ్రగ్స్‌కు దూరంగా ఉంచేందుకు యత్నిస్తున్నాం. ఫామ్‌హౌస్‌లు, పబ్బులు వంటివాటికి యువత దూరంగా ఉండాలి. మిగతా2లో...

## కాళేశ్వరం అవినీతికి
# కెసిఆర్ బాధ్యుడు


అవినీతిని పట్టుకోవడంలో సిఎం రేవంత్ విఫలం

కవితకు ప్రజాదరణ ఉంటే ఆదరిస్తారు

మీడియాతో కేంద్రమంత్రి బండి సంజయ్



**తొలి అక్షరం/కరీంనగర్,మార్చి28 :** కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని బండి సంజయ్ స్పష్టం చేశారు. మరోసారి తెలంగాణ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారశైలి, కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యం, కవిత కొత్త పార్టీ, తాజా రాజకీయ పరిణామాలపై బండి సంజయ్ తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. తాజాగా కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..'కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు మిగతా2లో...



## విజయవాడలో ఐజెయూ ప్లీనరీ

ప్రారంభించిన సిఎం చంద్రబాబు


**తొలి అక్షరం/విజయవాడ,మార్చి28 :** విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) 11వ ప్లీనరీ సమావేశాలను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, మంత్రులు పార్థసారథి, మిగతా2లో...

## పోలీస్ శాఖపై
# తీవ్ర నిర్లక్ష్యం

నియామకాల్లో తీరని జాప్యం

ఆర్టీసీ, బిసి, సంక్షేమంలోనూ అదే వైఖరి

అసెంబ్లీ నుంచి బిఆర్ఎస్ వాకౌట్



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి28:** పోలీసులు, ఆర్టీసీ, బీసీ సంక్షేమంపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. అంతకుముందు హరీశ్‌రావు మాట్లాడుతూ.. పోలీస్ నియామకాల్లో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. వడ్డించేవాడు మనవాడు అయితే ఎక్కడున్నా లడ్డూ వస్తుందని అంటారు.. కానీ ముఖ్యమంత్రి వద్దనే పోలీసు శాఖ ఉన్నప్పటికీ ఇంత నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. రాత్రింబవళ్లు కష్టపడే వారు పోలీసులు అని.. మిగతా2లో...

# అందుబాటులోకి మరో అంతర్జాతీయ విమానాశ్రయం

(మొదటి పేజీ తరువాయి)

ఉద్దేశించే మోదీ మాట్లాడారు. గతంలో ఉత్తర్‌ప్రదేశ్‌లో అధికారంలో ఉన్నవారు తమ పదవులను కోల్పోతామనే భయంతో ఈ నగరానికి రావడమే మానేశారు. సమాజ్‌వాదీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఓసారి నోయిడాకు వచ్చేందుకు ప్లాన్ చేసుకున్నాను. అప్పుడు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ఆందోళనకు గురయ్యారు. ఆయన రాకపోగా.. నన్నుకూడా రావొద్దని చెప్పారు. 'మోదీజీ నోయిడా వెళ్లొద్దు. మీరు ఇటీవలే ప్రధాని అయ్యారు' అని చెప్పుకొచ్చారు. నేను వెంటనే 'ఆ ప్రాంత ప్రజల ఆశీర్వాదం కోసం వెళ్తాను. అది సుదీర్ఘకాలం దేశానికి సేవ చేసే అవకాశాన్ని ఇస్తుంది' అని నాడు బదులిచ్చాను. అసలు ఈ నమ్మకానికి 1988 జూన్‌లో పునాది పడింది. అప్పుడు వీర్ బహదూర్ సింగ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన నోయిడా వెళ్లి వచ్చిన కొన్ని రోజులకే సీఎం పదవిని కోల్పోవాల్సి వచ్చింది. ఆ తర్వాత మరికొందరు సీఎంలకు అలాంటి పరిస్థితే ఎదురైంది. 1989లో ఎన్‌డీ తివారీ, 1995లో ములాయంసింగ్ యాదవ్, 1997లో మాయావతి, 1999లో కల్యాణ్ సింగ్ కూడా ఆ నగర పర్యటన తర్వాతే సీఎం కుర్చీకి దూరమయ్యారు. ఈ నోయిడాను తప్పించుకోవడానికి నేతలు చిత్రవిచిత్రమైన కారణాలు వెతుక్కునేవారు. ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన రాజ్‌నాథ్ సింగ్ కూడా నోయిడా భయాన్ని విస్మరించలేకపోయారు. నోయిడా-ఢిల్లీని అనుసంధానించే డీఎన్‌డీ రైల్వేను నోయిడా నుంచి కాకుండా ఢిల్లీ వైపు నుంచి ప్రారంభించడం గమనార్హం అన్నారు. ఇక, 2013లో ఆ నగరంలో జరిగిన ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ సమిట్‌కు నాటి ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ హాజరుకాలేదు. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆ సమిట్‌కు చీఫ్‌గెస్ట్ అయినా కూడా యాదవ్ రాకపోవడం గమనార్హం. దాద్రి మూకదాడి బాధిత కుటుంబాన్ని నోయిడా వెళ్లి కలవలేక.. లఖ్‌నవూకే రప్పించుకున్నారాయన. అయితే యోగి ఆదిత్యనాథ్ మాత్రం నోయిడా మూఢనమ్మకాన్ని పట్టించుకోలేదు. తమ ప్రభుత్వ విధానాలు.. దేశం, ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగానే ఉంటాయన్నారు. నోయిడాలోని జేవర్ ప్రాంతంలో పీపీపీ పద్ధతిలో రూ.11,200 కోట్లతో ఈ విమానాశ్రయాన్ని నిర్మిస్తున్నారు. అధునాతన నావిగేషన్ సిస్టమ్స్ సాయంతో, 3,900 మీటర్ల పొడవైన ఈ విమానాశ్రయ రన్‌వేపై అతిపెద్ద విమానాలు కూడా రాకపోకలు సాగించే వీలుంది. సరకు రవాణా కోసం కార్గో-లాజిస్టిక్ జోన్లను అనుసంధానం చేస్తూ మల్టీమోడల్ కార్గో హబ్‌నూ నిర్మించారు. కార్యక్రమంలో యూపి సిఎం యోగి, కేంద్రమంత్రి రమ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక్కటే రాజధాని..అది అమరావతి

(మొదటి పేజీ తరువాయి)

రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారని తెలిపారు. వైసీపీ పాలనలో అమరావతిపై కక్ష కట్టారని, మూడు రాజధానులంటూ మూడుముక్కలాట ఆడారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో ప్రజలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతులను హింసించారని ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతిపై చర్చలో శనివారం పవన్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. 'రాజకీయ స్థిరత్వం చాలా ముఖ్యం. తెలంగాణ వేరు.. ఏపీ వేరు అనే భావన మాకెప్పుడూ లేదు. తెలుగునేల అనేదొక్కటే మా భావన. రాష్ట్ర విభజనలో కాంగ్రెస్ బాధ్యతగా వ్యవహరించలేదు. రాజధాని లేని రాష్ట్రంగా మనం ఇంకా కొట్టుకుంటూనే ఉన్నాం. ఏపీ నేలపై ప్రేమతోనే ఎలాంటి షరతులు లేకుండా టీడీపీతో కలిశాం. రాష్ట్రాన్ని కాపాడుకోవాలనే కూటమిగా ఏర్పడ్డాం. వైసీపీ హయాంలో ఎక్కడ చూసినా అరాచకమే. ఇళ్ల నుంచి బయటకు రావాలంటే మహిళలు భయపడేవారు. ప్రశ్నించిన అందరిపైనా దాడులు చేశారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని విభజించేటప్పుడు కాంగ్రెస్ బాధ్యతగా వ్యవహరించ లేదని అన్నారు. రాష్ట్రం ఏర్పడే నాటికి సరైన కార్యాలయాలు లేవని, చంద్రబాబు బలమైన ఆశావాది కాబట్టి.. కార్యాలయాలు లేకపోయినా టెంట్ వేసుకొనైనా పని చేద్దామని ఆశించారన్నారు. రాష్ట్రం ఏర్పడి ఇన్నేళ్లయి నా.. ఇప్పటికీ రాజధాని కోసం కొట్టుకుంటున్నాం. ఇప్పటికీ రాజధాని, సరైన హైకోర్టు లేదని తలచుకుంటే బాధేస్తోంది. అభివృద్ధికి రాజకీయ స్థిరత్వం చాలా ముఖ్యం. రాజధాని కోసం మెజార్టీ రైతులు ఇష్టపూర్వకంగానే భూములు ఇచ్చారు. ఎలాంటి గొడవలు లేకుండా 33వేల ఎకరాలు రాజధాని కోసం సేకరించారు. 2019లో ప్రభుత్వం మారాక.. అమరావతిపై కక్ష కట్టారు. అమరావతి రైతులకు మద్దతుగా నేను వెళ్తే.. ముళ్ల కంచెలు వేశారు. వైకాపా హయాంలో శాసన సభ్యులకే రక్షణ లేకపోతే.. రైతులకు ఎలా ఉంటుంది? రాజధాని కోసం భూములిచ్చిన రైతులను వైకాపా హయాంలో హింసించారు. వైకాపా హయాంలో మూడు రాజధానుల ప్రతిపాదన చేశారు. రాజధాని సమస్యను పరిష్కరించకపోగా.. కఠినం చేశారు. వైకాపా మళ్లీ వస్తే.. పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. వైకాపా మళ్లీ రాదు.. వచ్చినా ఏం చేయలేదు. అమరావతి రైతుల కోసం మనమంతా ఒకే మాటపై ఉండాలని అన్నారు. అమరావతిపై జనసేన ఎప్పుడూ మాట మార్చదు. దీనికి కట్టుబడి ఉన్నాం. చట్టసభల్లో కూర్చొని దాడులు చేస్తామంటే.. చూస్తూ ఊరుకోం అన్నారు. రాష్ట్రంలో రాజకీయ స్థిరత్వం ఉంటేనే.. పెట్టుబడులు వస్తాయి. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసేటప్పుడు చంద్రబాబును అందరూ విమర్శించారు. ప్రపంచబ్యాంకుతో కుమ్మక్కయ్యారని ఆరోపించేవాళ్లు. రాజకీయ నేత ఎన్నికల గురించి ఆలోచిస్తాడు. దార్శనికుడు ఒక తరం గురించి ఆలోచిస్తాడని పవన్ అన్నారు.

# మూసీని అడ్డుకుంటే శివతాండవమే...

(మొదటి పేజీ తరువాయి)

నగరం మత సామరస్యానికి వేదిక. మూసీ పరీవాహకంలో చారిత్రక శివాలయాన్ని పునఃనిర్మించాలని ఈశ్వరుని ఆశీర్వాదంతో పనులు మొదలుపెట్టాం. దీనిపై పెడార్థాలు తీసి విమర్శించే వారిపై ప్రజలే శివతాండవం చేస్తారని హెచ్చరించారు. ఆరు నూరైనా ఈ ప్రాజెక్టు ఆగదు.. ఇది శివదీక్ష. రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి ఈ ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం. ఇది ఓట్ల కోసం.. నోట్ల కోసం చేస్తున్న పని కాదు. ఇది చరిత్రలో దేవుడి ఇచ్చిన గొప్ప అవకాశం.. ప్రజల పట్ల మాకున్న చిత్తశుద్ధి. ప్రజలే మాకు దేవుళ్లు. వారి ఆకాంక్షల మేరకే చేస్తున్నాం. చరిత్రాత్మక మందిరాన్ని నిర్మించుకోవడం ఒక చారిత్రక సందర్భం. ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఈ పని జరుగుతోందని అనుకోవట్లేదని సిఎం అన్నారు. శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదంటారు. ఇది దైవేచ్ఛతో జరుగుతున్న కార్యక్రమం. 8 ఎకరాల్లో రూ.700కోట్లతో ఆలయాలను అభివృద్ధి చేస్తున్నాం. ఈ ప్రాంతానికి 1400 ఏళ్ల చరిత్ర ఉంది. ఈ చరిత్ర కనుమరుగు కాకుండా భవిష్యత్తు తరాలకు అందించాలన్నదే మా ప్రభుత్వ ఆలోచన. మూసీ నది పునరుజ్జీవనం చేయాలని చాలా మంది ప్రయత్నించారు. కారణాలు ఏవైనా ఆ ప్రయత్నాలు ముందుకు సాగలేదు. ఆ అవకాశం మనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నా అని వివరించారు.. విమర్శలు వచ్చినా, అడ్డంకులు సృష్టించినా దేవుడే వాటిని తొలగిస్తాడు. తెలంగాణ పౌరులకు నా విజ్ఞప్తి ఒక్కటే. చరిత్రను గమనిస్తే నది పరీవాహకంలోనే నాగరికత అభివృద్ధి చెందింది. సముద్ర పరీవాహకంలో వ్యాపారం, ఆర్థిక అభివృద్ధి జరిగింది. మూసా, ఈసా నదులు ఉన్నా సరైన విధంగా మనం ఉపయోగించుకోలేదు. మానవ తప్పిదాలతోనే మూసీ కాలుష్య కారకంగా మారిందని దానిని మార్చాల్సిందేనని అన్నారు. డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, సిఎస్ రామకృష్ణారావు,డిజిపి శివధర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే పాల్గొన్నారు.

# పోలీస్ శాఖపై తీవ్ర నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రం కోసంసమాజం పనిచేస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. పోలీసులను కేసీఆర్ ఎంతగానో గౌరవించారని అన్నారు. 40, 50 పోస్టులను భర్తీ చేశారని తెలిపారు. కొత్త కమిషనరేట్లను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల సంక్షేమంపై తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని మండిపడ్డారు. కొన్ని జిల్లాలకు మాత్రమే టీఏలు, డీఏలు ఇస్తున్నారని తెలిపారు. ఏడు టీఏ బిల్లులు, మూడు సరెండర్ లీవులు, ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. పోలీసుల భద్రత పథకాన్ని ఒక లక్షకు మాత్రమే పరిమితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసు శాఖలో ప్రమోషన్లను పక్కనబెట్టారని హరీశ్‌రావు తెలిపారు. పోలీసులకు ఈహెచ్‌ఎస్‌ను ఇంప్లిమెంట్ చేస్తలేరని పేర్కొన్నారు. 2024 తర్వాత ఇప్పటివరకు పోలీస్ రిక్రూట్‌మెంట్ చేపట్టలేదని అన్నారు. అభ్యర్థులు నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. గత సంవత్సరం కంటే 400 కోట్ల బ్జడెట్‌ను ఎందుకు తగ్గించారని హరీశ్‌రావు ప్రశ్నించారు. పెంచాల్సిన బ్జడెట్ ఎందుకు తగ్గిందని నిలదీశారు. మా ప్రశ్నలకు మంత్రి నుంచి ఎలాంటి అస్యూరెన్స్ లేదని మండిపడ్డారు. అలాగే ఆర్టీసీ ఉద్యోగులకు , కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని హరీశ్ అన్నారు. పోలీసుల టీఏలు, డీఏలు, సరెండర్ లీవులు విడుదల చేయనందుకు నిరసనగా, పోలీసుల ఆరోగ్య భద్రతా పథకంపై భరోసా ఇవ్వనందుకు నిరసనగా, పోలీసు శాఖలో ఉన్న 17వేల ఖాళీల భర్తీపై సమాధానం చెప్పనందుకు నిరసనగా, పోలీసులకు కొత్త వాహనాల విషయంలో సమాధానం చెప్పనందుకు నిరసనగా, బీసీల ఆత్మగౌరవ విషయంలో స్పష్టత ఇవ్వనందుకు నిరసనగా, బీసీ సబ్ ఎలాన్ నిదుల కేటాయింపుపై వైఖరి చెప్పనందుకు నిరసనగా, ప్రభుత్వ ఉద్యోగులుగా ఆర్టీసీ ఉద్యోగుల అపాయింటెడ్ డేట్ చెప్పనందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నామని ప్రకటించారు.

# కంచె చేను మేసినట్లుగా ఉంది

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి28 :** అక్రమ మైనింగ్ ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ మైనింగ్ వ్యవహారంపై అసెంబ్లీలో దుమారం చెలరేగింది. అక్మ మైనింగ్‌పై చర్యలు తీసుకోవడం లేదంటూ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. అసెంబ్లీలో మైనింగ్ అంశంపై మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'కంచె చేను మేసినట్లు... రక్షకుడే భక్షకుడిలా మారినట్లు అక్రమ మైనింగ్ జరుగుతోంది' అని విమర్శించారు. నగరం నడిబొడ్డున అక్రమ మైనింగ్ జరుగుతోందని.. రాఘవ కన్స్ట్రక్షన్స్ నడుపుతున్న క్రషర్లకు ఎలాంటి అనుమతులు లేవని ఆయన ఆరోపించారు. క్రషర్ నడపాలంటే 8 రకాల అనుమతులు కావాలని.. కానీ నిబంధనలు పాటించకుండా నడుపుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి కోట్ల రూపాయలు గండిపడుతుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. మైనింగ్ శాఖ ఇప్పటికే షోకాజ్ నోటీసులు, డిమాండ్ నోటీసులు ఇచ్చినా చర్యలు జరగడం లేదని తెలిపారు. అనుమతులు లేని క్రషర్‌ను మూసివేయాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు మైనింగ్ శాఖ లేఖ రాసినా ఎలాంటి చర్యలు లేవని వ్యాఖ్యలు చేశారు. ఒక క్రషర్ కంపెనీ వల్ల కాలుష్యం పెరుగుతోందని ట్వీట్ పెట్టానని.. ఈ ట్వీట్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తీవ్రంగా స్పందించారని సభలో హరీశ్ తెలిపారు. 'విచారణ జరిపిస్తారని అన్నారు మంచిదే. పొంగులేటి మంత్రిగా ఉన్నప్పుడు విచారణ జరపడం పద్ధతి కాదు. మంత్రి పదవికి పొంగులేటి రాజీనామా చేసిన తర్వాత విచారణ జరిపించాలి' అని హరీష్ రావు డిమాండ్ చేశారు. 'నాకు పొంగులేటి మంచి మిత్రుడు. ఆయన, నేను కలిసి పనిచేశాం. నాకు వ్యక్తిగత ఉద్దేశాలు లేవు. గతంలో మేం తప్పులు చేశాం కాబట్టి మీరు తప్పులు చేస్తామనడం మంచిది కాదు. ఓబుళాపురం మైన్స్‌పై కూడా సభలో చర్చ జరిగింది. ఓబుళాపురం మైన్స్ విషయంలో హౌస్ కమిటీ వేశారు. ఆరోపణలు చేసిన నాగం జనార్ధన్ రెడ్డిని హౌస్ కమిటీకి హెడ్‌గా పెట్టారు. తప్పు చేయకపోతే హౌస్ కమిటీ వేయండి. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించండి' అంటూ హరీశ్ రావు పట్టుబట్టారు. హరీశ్ రావు వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు సీరియస్ అయ్యారు. హరీశ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. 'విచారణ కోరారు... జరిపిస్తామని అన్నాం.. ఇంకా ఏంటి. మంత్రి పేరు ఎలా తీసుకుంటారు. హరీశ్ రావు చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకోవాలి. మంత్రి ఎందుకు రాజీనామా చేయాలి. అడ్డగోలు ఆరోపణలు సరికాదు. హరీశ్ మాటలు రికార్డ్ నుంచి తొలగించాలి' అని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. హరీష్ రావు అసలు ఉద్దేశం ఏంటో చెప్పాలని మంత్రి సీతక్క అన్నారు. కేసీఆర్ హయాంలో 40 క్రషర్లకు పర్మిషన్ ఇచ్చారని గుర్తుచేశారు. కావాలని మంత్రి పొంగులేటిని టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. ఉద్దేశపూర్వకంగా మంత్రుల పేర్లు తీస్తున్నారన్నారు. పదేళ్ల అక్రమాలపై విచారణ చేయాలని మంత్రి సీతక్క అన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ.. పదేళ్లు జరిగిన మైనింగ్‌పై విచారణ జరిపిద్దామన్నారు. పదేళ్ల అడ్డగోలుగా ఇసుక దోపిడి చేశారని ఆరోపించారు. తప్పు చేసిన వారిపై తప్పకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు.

# చిన్నారులకు పౌష్టికాహారం తొలిముద్ద

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి28:** దేశంలో ప్రస్తుతం ఆహారభద్రత ఉంది కానీ, పౌష్టికాహారం అందట్లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనసభ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం కింద 'తొలిముద్ద' కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. రెడీ టూ కుక్ ఫుడ్ ఉప్మా, కిచిడీ మిక్స్ ను బ్రేక్ ఫాస్ట్‌గా అందించనుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ అమలు చేయడం వెనుక సహేతుక కారణం ఉందన్నారు. బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టికాహారం అందిస్తున్నాం. పిల్లలకు పౌష్టికాహారం అందితేనే మానసిక ఎదుగుదల ఉంటుందన్నారు. అంగన్వాడీ సిబ్బందిని ప్రభుత్వం కుటుంబసభ్యుల్లా భావిస్తోంది. వారి సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నాం. అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదు. సొంత భవనాలు నిర్మించే చర్యలు చేపట్టాం. సమతులాహారం లేకపోవడం వల్లే ఎక్కువ సమస్యలు వస్తున్నాయని సీఎం అన్నారు. గతంలో దేశంలో నిరక్షరాస్యతను తగ్గించేందుకు, వ్యవసాయ అభివృద్ధికి తొలి ప్రధాని నెహ్రూ ఎడ్యుకేషన్, ఇరిగేషన్‌కు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. దేశంలో ప్రస్తుతం ఆహార భద్రతఉంది.. కానీ పౌష్టికాహారం అందడం లేదు. అందుకే ప్రభుత్వం బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టిక ఆహారం అందిస్తోంది. అందుకే తాజాగా బ్రేక్ ఫాస్ట్ స్కీంను కూడా ప్రారభించాము. ప్రభుత్వం ఎంత మంచి ప్రణాళికలు చేసినా.. అమలు చేయాల్సింది అంగన్వాడీ టీచర్లు మాత్రమే. అందుకే ఈ ప్రభుత్వం మీపై గురుతర బాధ్యత పెట్టిందని రేవంత్ రెడ్డి అన్నారు. సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బందికి మొబైల్ ఫోన్లు సీఎం రేవంత్ రెడ్డి పంపిణీ చేశారు. అంగన్వాడీ భవనాలు నిర్మించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఏ మాత్రం ఆర్థిక వెసులుబాటు కలిగినా ముందుగా మీ సమస్యలనే పరిష్కరిస్తామని అంగన్వాడీలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం, చైల్డ్ వెల్ఫేర్ కమిషన్ చైర్మన్ సీతా దయాకర్‌రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీసీతరామ పట్టాభిషేకం

**తొలి అక్షరం/భద్రాచలం,మార్చి28:** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పట్టాభిషేక మహోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. వేలాది మంది భక్తుల సమక్షంలో జయ జయ నీరాజనాల మధ్య దేవదేవుడికి అర్చకులు సమస్త నదీ జలాలతో అభిషేకం చేశారు. ఈ పుణ్య జలాన్ని భక్తులపై చిలకరించి సమస్త లోకాలు శుభాలతో వర్ధిల్లాలని ఆశీస్సులు పలికారు. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఈ వేడుకకు హాజరై సీతారాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే వెంకట్రావు దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు ఈ ఉత్సవాన్ని తిలకించారు.

# విజయవాడలో ఐజెయూ ప్లీనరీ

(మొదటి పేజీ తరువాయి)

నిమ్మల రామానాయుడు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. మీడియాతో తనకు మంచి సంబంధం ఉందన్నారు. 1996లో ప్రెస్ అకాడమీ ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. ప్రస్తుత కాలంలో జర్నలిజం బాగా మారిపోయింది. రాజకీయపార్టీలకు మీడియా సంస్థలు ఉండటం ప్రమాదం. ఫేక్ న్యూస్ ప్రమోషన్ డేంజరస్ ట్రెండ్‌గా మారింది. అసలైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు ఇస్తాం అని అన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకుడు సుబ్బారావు మాట్లాడుతూ.. జర్నలిస్ట్ యాక్సిడెంట్ పాలసీని పునరుద్ధరించాలన్నారు. ఇళ్లస్థలాల అంశంపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. 15 రాష్టాల్లో రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ వస్తోందని, ఏపీలోనూ అవకాశం మేరకు నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కె. శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో క్రీడా స్ఫూర్తికి చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్‌ఎస్ ఆలోచనలు ఫామ్‌హౌస్‌లు, పబ్బుల్లో పార్టీలు, విందులే' అని ప్రతిపక్ష పార్టీపై విమర్శలు గుప్పించారు రేవంత్. ఎల్బీ స్టేడియాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడం సహా రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహిస్తున్నామని ఆయన అన్నారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి నింపుతున్నామన్న ఆయన.. వారు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కోరారు. 'స్పోర్ట్స్, కల్చరల్ మీట్-2026' పేరిట నిర్వహిస్తున్న ఈ పోటీలకు సీఎం రేవంత్‌రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, సలహాదారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఎమ్మెల్యేలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ఫుట్‌బాల్ ఆడారు. లెమన్ అండ్ స్పూన్ పోటీలో మంత్రి కొండా సురేఖ మొదటి బహుమతి గెలుచుకోగా.. ఎమ్మెల్యేలు యశస్విని రెడ్డి, రాగమయి రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. క్రీడా పోటీల ప్రారంభం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. నిత్యం రాజకీయాల్లో మునిగి తేలుతూ, నిరంతరం సమస్యల పరిష్కారం కోసం విరామం లేకుండా పని చేసేవారికి ఇది అద్భుత అవకాశం అన్నారు. ఇక్కడ అద్భుతంగా ఆడలేకపోవచ్చు గానీ, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించేందుకు ఎల్బీ స్టేడియం వేదిక అవుతుందన్నారు. ఈ మైదానంలో శిక్షణ పొందిన వారు మంత్రివర్గంలో ఉన్నారు. క్రికెట్‌లో దేశానికి వన్నె తెచ్చిన అజారుద్దీన్ మంత్రివర్గ సభ్యుడిగా ఉన్నారు. రంజీ క్రికెట్ ఆడిన వాకిటి శ్రీహరి క్రీడా శాఖ మంత్రిగా ఉన్నారు. ఒకప్పుడు క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఉండేది. కానీ, తెలంగాణ ఏర్పడిన తర్వాత క్రీడా స్ఫూర్తి కరవైంది. అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చాం. మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలని సీఎం కప్ పోటీలను నిర్వహించాం అన్నారు. క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోంది. చదువుతోపాటు క్రీడల్లో ఆసక్తి పెంచుకోవాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేస్తున్నా. క్రీడా స్ఫూర్తిని నింపేందుకే ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీని హైదరాబాద్ తీసుకొచ్చాం అని అన్నారు. దీనిపై ప్రతిపక్ష నాయకులు వివాదం సృష్టించే ప్రయత్నం చేశారు. మెస్సీ ఇక్కడికి వస్తే.. హైదరాబాద్ ఖ్యాతి ప్రపంచానికి తెలిసింది. ఎల్బీ స్టేడియం రాజకీయ కార్యకలాపాలకే పరిమితమైంది. దీనిని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. గచ్చిబౌలి స్టేడియంను ప్రపంచ క్రీడా పోటీలు నిర్వహించేలా అభివృద్ధి చేయబోతున్నాం. బేగంపేట హాకీ క్రీడా మైదానాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది. మళ్లీ ఆ స్థాయి క్రీడాకారులను తయారు చేయాలని సంకల్పించాం అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# కాళేశ్వరం అవినీతికి కెసిఆర్ బాధ్యుడు

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ అతిపెద్ద ఇంజనీర్. టోపి పెట్టుకొని ప్రాజెక్టును డిజైన్ చేసింది ఆయనే. ఈ ప్రాజెక్టు కుంగిపోవడానికి, ప్రజా ధనం వృథా కావడానికి కేసీఆర్ నిర్ణయాలే కారణం. ప్రజలు ప్రతి విషయాన్నీ గమనించి సరైన నిర్ణయం తీసుకుంటున్నారు' అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవడంలో అధికార ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. 'సీఎం రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న భాష తెలంగాణ సమాజం తలదించుకునేలా ఉంది. ప్రజలు సైతం ఆయన భాషపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి మరీ దిగజారిపోయి.. ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఆయన వ్యవహార శైలి మార్చుకుంటే మంచిదని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించారు. ముఖ్యమంత్రికి ఎన్నికల ముందు గుడ్లు గుర్తుకు వస్తాయి. గాడిద గుడ్లు అంటారు. ఎన్నికలు అయిపోయాక తొండలు గుర్తుకు వస్తాయి. తొక్కుడు గుర్తుకు వస్తుందన్నారు. కాళేశ్వరం గురించి ప్రస్తావిస్తూ.. ఆ ప్రాజెక్టును డిజైన్ చేసింది కేసీఆర్ ప్రభుత్వమే అన్నారు.. కాళేశ్వరం కూలిపోవడానికి అప్పుడున్న బీఆర్‌ఎస్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కుమ్మక్కయ్యారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి, కేసీఆర్‌లు కలిసే రాజకీయం చేస్తారని ఆరోపించారు. 'ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన స్థాయి మరిచి మాట్లాడుతున్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణకి ముఖ్యమంత్రి.. ఉత్తరాది రాష్ట్రాల నాయకుడు కాదు. ముందు మీరు ప్రకటించిన మొదలు ఆరు గ్యారంటీలు అమలు చెయ్యాలి.

# రత్న పాఠశాలలో గురువుకు అపూర్వ గౌరవం 15 ఏళ్ల సేవలకు ఘనంగా వీడ్కోలు

● రత్న పాఠశాల కరస్పాండెంట్ వేముల రమేష్





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 28:** సాధారణంగా ప్రైవేటు పాఠశాలలు అంటే అవసరానికి వాడుకుని వదిలేస్తారనే నానుడి ఉంది.కానీ,నిబద్ధతతో పనిచేసే ఉపాధ్యాయులను విద్యాసంస్థలు ఎప్పుడూ గౌరవిస్తాయని రత్న పాఠశాల కరస్పాండెంట్ వేముల రమేష్ అన్నారు.తొర్రూర్ పట్టణం లోని రత్న పాఠశాలలో గత 15 సంవత్సరాలుగా ఈ పాఠశాలలో నర్సరీ హోమ్ టీచర్‌గా సేవలందిస్తున్న రాసాల రాజ్యలక్ష్మికి యాజమాన్యం అపూర్వ గౌరవాన్ని అందిస్తూ ఘనంగా వీడ్కోలు పలికింది.రాజ్యలక్ష్మి గత దశాబ్దన్నర కాలంగా వేలాది మంది చిన్నారులకు ఓనమాలు నేర్పించి, వారి విద్యా ప్రయాణానికి పునాది వేశారు.ఎంతో మంది విద్యార్థులకు మార్గదర్శిగా నిలిచిన ఆమె, శుక్రవారం రత్న పాఠశాల నుండి పదవీ విరమణ పొందారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఆమెను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి ఘనంగా వీడ్కోలు పలికింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల కరస్పాండెంట్ వేముల రమేష్, డైరెక్టర్ సిబ్బు పాలు, మరియు ప్రిన్సిపల్ కడియం శ్రీనివాసులు మాట్లాడుతూ.. రాజ్యలక్ష్మి సేవలను కొనియాడారు. ఒకే పాఠశాలలో సుదీర్ఘ కాలం పనిచేయడం ఆమె క్రమశిక్షణకు, వృత్తి పట్ల ఉన్న మక్కువకు నిదర్శనమని వారు పేర్కొన్నారు. ప్రైవేటు రంగంలో ఉన్నప్పటికీ, నిరంతర సేవలు అందించే ఉపాధ్యాయులను గౌరవించడం తమ బాధ్యతని వారు తెలిపారు

# తొర్రూర్‌లో తిరిగి పునఃప్రారంభం కానున్న మంగళవారం అన్నదానం

● మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపకులు సిరికొండ విక్రమ్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 28:** తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక యాచకులు చిరు వ్యాపారులు మరియు ప్రయాణికుల ఆకలి తీర్చడమే లక్ష్యంగా మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం పునఃప్రారంభం కానుంది.సంస్థ వ్యవస్థాపకులు సిరికొండ విక్రమ్ అన్నారు.మున్సిపల్ కోడ్ కారణంగా గత కొంతకాలంగా తాత్కాలికంగా నిలిచిపోయిన ఈ సేవను మళ్లీ ప్రారంభించబోతున్నట్లు సంస్థ నిర్వాహకులు ప్రకటించారు.రాబోయే ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని పునఃప్రారంభించనున్నారు.గతంలో లాగే ప్రతి మంగళవారం తొర్రూర్ పట్టణ కేంద్రంలో నిరుపేదలకు, అవసరార్థులకు ఉచిత భోజన సౌకర్య కల్పించబడుతుంది పట్టణంలోని యాచకులు,రోడ్డు పక్కన వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులు మరియు దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం ఈ కార్యక్రమం కొనసాగుతుంది.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు సిరికొండ విక్రమ్ కుమార్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ.కోడ్ కారణంగా అనివార్యంగా అన్నదానాన్ని నిలిపివేయాల్సి వచ్చింది. ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడమే మా సంస్థ ప్రధాన లక్ష్యం. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి రోజున మళ్ళీ ఈ సేవను ప్రారంభించడం మాకు ఎంతో సంతోషాన్ని ఇస్తోంది" అని పేర్కొన్నారు.

# రేగుల ప్రభుత్వ పాఠశాలలో లయన్స్ క్లబ్ తొర్రూర్ ఆధ్వర్యంలో వినూత్న సేవా కార్యక్రమాలు






**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 28:** తొర్రూర్ రేగుల మండల పరిధిలోని ఎంపీపీఎస్ రేగుల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో లయన్స్ క్లబ్ తొర్రూర్ వారి సహకారంతో పలు అభివృద్ధి మరియు సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.విద్యా బోధనలో కొత్త మెరుగులు పాఠశాల గదులను మరింత ఆకర్షణీయంగా మార్చేందుకు సుమారు ₹25,000/- వ్యయంతో గోడలపై పెయింటింగ్స్ వేయించారు.ఇందులో భాగంగా జాతీయ నాయకుల చిత్రాలు, సైన్స్ మరియు గణితానికి సంబంధించిన విద్యాపరమైన చిత్రాలను రూపొందించారు.ఇది విద్యార్థులకు దృశ్య రూపంలో పాఠాలను అర్థం చేసుకోవడానికి ఎంతగానో తోడ్పడుతుంది. **విద్యార్థులకు చేయూత:** పాఠశాల విద్యార్థులకు రాబోయే పరీక్షల దృష్ట్యా పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు.చిరు వ్యాపారులకు అండ రోడ్డు పక్కన పండ్లు అమ్ముకుంటూ జీవనం సాగించే పేద వ్యాపారులకు ఎండ, వాన నుండి రక్షణ పొందేందుకు రెండు పెద్ద గొడుగులను అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు.లయన్ డాక్టర్ సూర్నం రామ్ నరసయ్య లయన్, ఎల్ఎన్ ముదుపు రవీందర్ రెడ్డి,ఎల్ఎన్. వజినేపల్లి శ్రీనివాస్,పాల్గొని కార్యక్రమాలను ప్రారంభించారు.పాఠశాల హెడ్ మాస్టర్ పాక మాధవి, గ్రామ సర్పంచ్ వేర్పుల కొమురయ్య,ఉప సర్పంచ్ ద్రోపతి అనిల్ రెడ్డి, మరియు లావణ్య గోపాల్,తదితరులు పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధికి మరియు సామాజిక సేవకు తోడ్పడిన లయన్స్ క్లబ్ సభ్యులకు గ్రామస్తులు మరియు ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు.





# తొర్రూర్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా ఉపాహార ప్రసాద వితరణ

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 28:** తొర్రూర్ పట్టణ కేంద్రంలోని కంటాయపాలెం రోడ్డులోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తులకు ఉపాహార ప్రసాద వితరణ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.వికాస తరంగిణి తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో ప్రతి శనివారం జరిగే 'శాశ్వత శనివార కైంకర్య సేవ'లో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది. తొర్రూర్ పట్టణంలోని శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల అధినేత, ప్రముఖ డెంటల్ డాక్టర్ లయన్ బానోత్ కిరణ్ నాయక్, ప్రభుత్వ వైద్యురాలు స్రవంతి దంపతులు తమ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈ వారం దాతలుగా వ్యవహరించారు.ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు స్వయంగా అల్పాహార ప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఆలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల శ్రీకాంతా చార్యులు దంపతుల గోత్రనామాలపై ప్రత్యేక అర్చనలు



నిర్వహించి, తీర్థ ప్రసాదాలతో పాటు స్వామి వారి ఆశీస్సులను అందజేశారు.అనంతరం ఆలయ సంప్రదాయం ప్రకారం డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి, డాక్టర్ కిరణ్ నాయక్ దంపతులను స్వామి వారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కైంకర్య సేవలో ప్రతాపని వెంకటేశ్వర్లు, నాళ్ళ కృష్ణమూర్తి, ప్రసూన, ఉపేందర్ రావు, తమ్మి రమేష్, గోపారపు రామా, ఉపేందర్, యాద వెంకటేశ్వర్లు, మహానగరం న్యూస్ రిపోర్టర్ నాళ్ళ శ్రీనివాస్, జ్యోతి రిపోర్టర్ చోడవరపు రాము, వెంశెట్టి జగదీష్, దొడ్డ రఘు, దొడ్డ శ్రీనివాస్, గుమ్మడవల్లి మధు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు.





# ఆర్కే తండలో ఈజీఎస్ సిసి రోడ్డు పనులు ప్రారంభం

**- రామన్నకుంట తండా సర్పంచ్ గుగులోతు రేణుక -వీరన్న నాయక్**

**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 28:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం రామన్న కుంట తండ గ్రామంలో శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి సహకారంతో 5 లక్షల రూపాయల ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ గుగులోతు రేణుక – వీరన్న, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన తర్వాత అభివృద్ధికి నోచుకోలేనటువంటి తండాలను



ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో తండా గ్రామపంచాయతీలో ప్రతి వాడకి కి సిసి రోడ్ల నిర్మాణ పనులను ఏజీఎస్ పనుల ద్వారా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్న నర్సంపేట శాసనసభ సభ్యులు దొంతి మాధవరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు,అదేవిధంగా అభివృద్ధికి సహకరిస్తూ మా వెన్నంటే ఉంటూ ముందుకు నడిపిస్తున్న టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,మరియు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్కీ అశోక్ అన్నా లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్న రామన్నకుంట తండా సర్పంచ్ గూగులోత్ రేణుక -వీరన్న, ఉప సర్పంచ్ నీలమ్మ,వార్డు సభ్యులు శివాని– హరి భూషణ్,అనిత భాస్కర్,స్వప్న,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ శోభాయాత్ర విజయవంతం

**విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు**

**కులాలకు అతీతంగా పాల్గొన్న హిందువులు...పార్టీలకు అతీతంగా పాల్గొన్న ప్రజాప్రతినిధులు**

**గడప లోపటే కులం...గడప దాటితే హిందువులం అని నిరూపించిన శ్రీరామ శోభాయాత్ర**

**శోభయాత్ర అధ్యక్షులు చెట్ల వెంకటేష్**

**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి28:** నిన్న శుక్రవారం నాడు శ్రీరామనవమి సందర్భంగా షాద్నగర్ హిందు వాహిని ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరామ శోభాయాత్రను విజయవంతం చేసిన ప్రతి ఒక్క హిందూ బంధువుకి పేరుపేరునా షాద్నగర్ హిందూ వాహిని శాఖ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం, షాద్నగర్లో శ్రీరామ శోభాయాత్ర 18



సంవత్సరాలుగా నిర్వహించడం జరుగుతుంది, మొదలుపెట్టినప్పటి నుండి ఇప్పటివరకు ప్రతి సంవత్సరం శోభ యాత్రలో పాల్గొనే సంఖ్య పెరుగుతూనే వస్తుంది అదే విధంగా నిన్న జరిగిన శోభాయాత్రలో షాద్నగర్ హిందూ యువత హిందూ కుటుంబాలు హిందూ మాతృమూర్తులు భారీ ఎత్తున పాల్గొని మన ఆరాధ్య దైవం మర్యాద పురుషోత్తముడు ఆ శ్రీరామచంద్రమూర్తి శోభాయాత్రను విజయవంతం చేయడం చాలా సంతోషకరమైన విషయం ఇదే విధంగా హిందువులందరూ ఏకతాటిపైకి వచ్చి మనకి మనం అండగా ఉంటూ హిందూ సమాజాన్ని ధర్మాన్ని రక్షించుకునే విధంగా కలిసి పని చేయాలని కోరుకుంటూ మరొకసారి ఈ శోభాయాత్రను విజయవంతం చేయడానికి సహికిరించిన ప్రతి ఒక్కరికి రాజకీయ నాయకులకు హిందూ యువకులకు హిందు వాహిని కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. **శోభాయాత్ర నిర్వాహక సభ్యులు**హిందువాహిని జిల్లా కార్యదర్శి సళ్ళ మహేష్, హిందూ వాహిని షాద్నగర్ పట్టణ అధ్యక్షుడు చింతకుంట రాఘవేందర్, క్యమ మహేష్, అమ్మాపురం శేఖర్ గౌడ్, గుండు అశోక్,పసులోటి శ్రావణ్, గుడాల రమేష్, గంద్రతి శివ శంకర్, సిహెచ్ కుమార్, లింగారం సాయి గౌడ్, కర్ణకోట అంజి, అశోక్, అల్లాడి శ్రీను, మ్యాదమౌని మధు, రవీందర్, శ్రీనాథ్, రామకృష్ణ, అజయ్, గౌతమ్ రాజ్ (అభి), రెడ్డిమోని శ్రీను, రాజు , అరుసాని వెంకటేష్, సాయి వంశీ, శ్రీహరి గౌడ్, అక్షయ్ , శ్రీను, మంజునాథ్, సంతోష్, భాను, వంశీ తదితరులు.

# పత్తి గోదాంలో అగ్ని ప్రమాదం

**ఉరుముల ప్రభావం కారణంతోనే అగ్ని ప్రమాదమా..? అనే కోణంలో దర్యాప్తు చేపడుతున్న పోలీసులు**

**20,800 పత్తి బెండల్ అగ్నికి ఆహుతి**

**సుమారు 60 కోట్ల నష్టం వాటిలిందని ప్రాథమిక సమాచారం**

**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి 28:** రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలోని శ్రీ కృష్ణ పత్తి గోదాంలో శనివారం ఉదయం అగ్ని ప్రమాదం సంభవించి, భారీగా నిల్వ ఉంచిన పత్తి దగ్ధమైంది.ఉదయం సుమారు 8 గంటల సమయంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో గోదాంలో ఉన్న పత్తి అగ్నికి ఆహుతైంది. దాదాపు 60 కోట్ల నష్టం వాటిలిందని తెలుస్తోంది. అధికారులు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.గోదాం బయట నుంచి పొగలు రావడం




గమనించిన సిబ్బంది వెంటనే అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి, పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.ఘటనపై సమాచారం అందుకున్న షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ, సీఐ ప్రసాద్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.గోదాంలో విద్యుత్ సరఫరా లేకపోవడం గమనార్హమని, నిన్న రాత్రి ఉరుములు, వర్షాల ప్రభావంతోనే మంటలు చెలరేగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఏసీపీ లక్ష్మీనారాయణ తెలిపారు.

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాల అభివృద్ధి: ఆరూరు సర్పంచ్ సుక్క ముత్యాలు



**తొలి అక్షరం :వలిగొండ, మార్చ్, 28:** అప్పా రెడ్డి పల్లి లో 10 లక్షల వ్యయంతో చీ=జు+టా ఫండ్స్ కింద జ. జ రోడ్డు మీూా కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి సహకారంతో అరూరు గ్రామ సర్పంచ్ సుక్క ముత్యాలు గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో మాజీ డీసీసీ ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, వార్డు మెంబర్లు వేముల అనిల్ కుమార్, రేఖ మచ్చగిరి, ముప్పిడి యాదమ్మ, బాసాని శ్రీనివాస్, క్యాదరి మనీష నరేష్, సుంకి ఉమా రాణి ఆనంద్ మరియు గ్రామ పెద్దలు సుక్క చెన్నయ్య, సుక్క బిక్షపతి, కొల్లూరి రామచంద్రయ్య, కొల్లూరి నరసింహ, సుక్క స్వామి, మొదల వీరేందర్, మోదల అశోక్, పగిడి ఆగమయ్య, మెడిదుల నరసింహ, ఐలయ్య, బండారు మైపాల్ రెడ్డి, కొప్పుల బాలరాజు, ఉపేంద్ర చారీ, మారగోని శీను,శ్రీనివాస చారీ, ఆవుల స్వామి, నాగార్జున రెడ్డి, ఎర్ర సాయి, బుర్ర శ్రీకర్, మెడిదుల అరుణ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు

## సత్యనారాయణ స్వామి వ్రతంలో కార్యక్రమంలో పాల్గొన్న పూస బాలకిషన్



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 28:** ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లలో భాగంగా రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన కేస వెంకటేశం స్వగృహం నందు నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించిన జిల్లా నాయకులు పూస బాలకిషన్ పేదల సొంతింటి కల నెరవేరిన్నందుకు ప్రజా ప్రభుత్వానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకి జిల్లా నాయకులు పూస బాలకిషన్ కి వారి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృత్ఞతలు తెలియజేశారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుటుంబ నియంత్రన చికిత్స శిబిరము

**- డాక్టర్ రహేళ తన్వీర్, డాక్టర్ సుమన్**



**తొలి అక్షరం / నెక్కొండ మార్చి 28:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రాహేల తన్వీర్,డాక్టర్ సుమన్ వారి ఆధ్వర్యంలో పురుషులకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స శిబిరము( ఎన్ ఎస్ వి క్యాంపు ) జరిగినది. ఇందులో భాగంగా ణఎ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ఐ,ప్రకాష్ మరియు సర్జన్( ఎన్ ఎస్ వి) శ్రీ ఏ.శ్రీ కృష్ణారావు, డాక్టర్ కే,.విజయ్ కుమార్. ఆమెన్ , డాక్టర్ అర్చన అలంకాని పేట మెడికల్ ఆఫీసర్, డాక్టర్రాహుల్ పాల్గొన్నారు.ఇందులో భాగంగా 11 మంది పురుషులకు శస్త్ర చికిత్సలు చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో హెచ్ ఎస్. వరమ్మ , హెల్త్ అసిస్టెంట్ రవిచందర్ రెడ్డి, స్టాఫ్ నర్స్ అర్చన, భాస్కర్, ల్యాబ్ టెక్నీషియన్ మల్లేశం, ఏఎన్ఎం లు సరిత, రజిత, స్వప్న,బాబు, శ్రీకాంత్ ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పేదవారికి వరం సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

**- గొట్లకొండ సర్పంచ్ భూక్య జనార్ధన్ నాయక్**

**తొలి అక్షరం / నెక్కొండ మార్చి 28:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని గొట్లకొండ తండా గ్రామపంచాయతీ లో ధరావతు హమ్ము కు గొట్లకొండ సర్పంచ్ భూక్య జనార్ధన్ నాయక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శంకర్,మాజీ సర్పంచ్ నైజాం,వార్డ్ మెంబర్ నేతవాత్ జగన్,మాలి, వీరన్న,సూర్య దేవేందర్, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## యువత బంగారు జీవితాన్ని విద్య వైపు చూపాలి

**డాక్టర్ పనకంటి. భాస్కరరావు ప్రిన్సిపల్ శ్రీ హిందూ డిగ్రీ కాలేజ్ రామన్నపేట**







**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 28:** రామన్నపేట మండల కేంద్రంలోని శ్రీ హిందూ డిగ్రీ కళాశాల నందు యాంటీ డ్రగ్స్ పై రామన్నపేట ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పనకంటి. భాస్కర్ రావు మాట్లాడుతూ విద్య చాలా గొప్పదని ఈ ప్రపంచాన్ని కేవలం విద్య ద్వారా మాత్రమే సాధించవచ్చు అని యువత ప్రధానంగా నేడు పరిస్థితుల్లో విద్యకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వాలని ధూమపానం మద్యపానానికి దూరంగా ఉండాలని నేడు క్షణికావేశంలో యువత తెలిసి తెలియని వయసులో డ్రగ్స్ కు అలవాటు పడి తమ యొక్క అమూల్యమైన జీవితాన్ని వారి తల్లిదండ్రుల యొక్క ఆశయాలకు విరుద్ధంగా ఎవరు కూడా వెళ్ళవద్దు అని విద్య ద్వారా ప్రపంచంలో దేనినైనా సాధించవచ్చు అని విద్యార్థులను ఉద్దేశించి ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించడం జరిగింది డ్రగ్స్ నిర్మూలించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకుంటే దానివల్ల నష్టపోయే విషయాలను కులంకషంగా చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బండారు శ్రీదేవి ఎక్సైజ్ సీఐ ఆర్ బాలాజీ నాయక్ ఎస్సై బి శివకృష్ణ అండ్ ఎన్ శంకర్ అనిల్ కృష్ణ వెంకటేష్ సోని కళాశాల అధ్యాపకులు వెంకటరమణారెడ్డి లింగస్వామి కళ్యాణి వెన్నెల సునీల్, పాల్గొనడం జరిగింది

## నిజాంపేట్ శ్రీ ఆంజనేయస్వామి గుడి ఆవరణంలో సీతారాముల కళ్యాణ మహోత్సవంలో రిపోర్టర్ సంపత్‌కు 'గౌరవ సత్కారం'

- భక్తిశ్రద్ధలతో నిజాంపేటలో సీతారాముల కళ్యాణం
- వేడుకల విజయవంతంలో మీడియా సహకారం అమోఘం
- రిపోర్టర్ సంపత్‌ను శాలువాతో సత్కరించిన ప్రధాన అర్చకులు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 28:** కుతుబుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని నిజాంపేట్ శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో నిన్న నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అశేష భక్తజనవాహిని మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. కనుల పండువగా సాగిన ఈ వేడుకను ప్రజల్లోకి తీసుకెళ్లడంలోనూ, ఉత్సవ నిర్వహణలోనూ విశేష సేవలందించిన రిపోర్టర్ సంపత్‌ను ఆలయ కమిటీ ఘనంగా గౌరవించింది. **అర్చకుల అభినందనలు:** ఈ సందర్భంగా శనివారం ఉదయం ఆలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ప్రధాన అర్చకులు రాము పంతులు సంపత్‌ను శాలువాతో సత్కరించి, ఆశీర్వచనాలు అందజేశారు. దైవకార్యాల ప్రచారంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని, సంపత్ అందించిన నిరంతర సహకారం వల్ల ఉత్సవాలు మరింత శోభాయమానంగా సాగాయని అర్చకులు కొనియాడారు. **హర్షం వ్యక్తం చేసిన భక్తులు:** సామాజిక బాధ్యతతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాల పట్ల సంపత్ చూపుతున్న చొరవ అభినందనీయమని స్థానిక భక్తులు, ఆలయ నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. నిస్వార్థంగా సేవ చేసే వారికి ఇలాంటి గుర్తింపు రావడం సమాజానికి మంచి ప్రేరణనిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మహా జన సభ సమావేశం

- సూరిపల్లి సర్పంచ్ గడ్డం రజిత- సురేష్ గౌడ్
- అసిస్టెంట్ రిజిస్టార్ ఈ, వెంకటేశ్వర్లు






**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 28:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని సూరిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయం సూరిపల్లి ఆవరణంలో ఈ,వెంకటేశ్వర్లు అసిస్టెంట్ రిజిస్టర్ పిఐసి వారి అధ్యక్షతన మహాజనసభ సమావేశం నిర్వహించడం జరిగింది. అసిస్టెంట్ రిజిస్టార్ ఈ, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సకాలంలో రుణాలు చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పడాలని కోరడం జరిగింది.ఈ సమావేశానికి సూరిపల్లి సర్పంచ్ శ్రీమతి గడ్డం రజిత – సురేష్ గౌడ్ , లింగగిరి సర్పంచ్ శ్రీమతి మెడబోయిన రజిత కుమారస్వామి , మరియు ఉమ్మడి చిన్న కొర్పోల్ సర్పంచులు, భానుత్ అనిత –బద్రు నాయక్,చెరువుముందరి తండా సర్పంచ్ శ్రీమతి కునుసోతు మంగమ్మ శ్రీనివాస్ మరియు సంఘ పరిధిలోని గ్రామాల రైతులు హజరు కావడం జరిగింది . మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరడమైనది. వివిధ గ్రామాల సర్పంచులను ఆహ్వానించిన తరుణంలో చెరువు ముందు తండా సర్పంచ్ కున్సూత్ మంగమ్మ –శ్రీనివాసు ని సన్మానించిన సూరిపల్లి సర్పంచ్ గడ్డం రజిత– సురేష్ గౌడ్, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాడుదుల రాజశేఖర్, చార్ల సుధీర్ రెడ్డి, ఇండ్ల సతీష్,పిట్టల ప్రభు,తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సీఈవో కడారి వీరస్వామి సెక్రటరీ, సిబ్బంది, రైతులు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## భైకాని నరసింహ మృతి చాలా బాధాకరం

- కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ సర్పంచ్ పల్లివాడ



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 28:** రామన్నపేట మండలం పల్లివాడ గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో సిపిఎం పార్టీ నాయకులు బై కానీ. నరసింహ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి నరసింహ సిపిఎం పార్టీకి చేసిన సేవలను గుర్తుకు చేసినారు. అనంతరం నరసింహ కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తల సహకారంతో 37 వేల రూపాయల ఆర్థిక సహాయం నరసింహ కుటుంబ సభ్యులకు అందజేసినారు భవిష్యత్తులో కూడా నరసింహ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపినారు ఏది ఏమైనా ఒక మంచి సిపిఎం పార్టీ నాయకుని కోల్పోవడం చాలా బాధాకరమని పార్టీకి నిబద్ధతతో పనిచేసే మంచి మనిషి అని వారు ఎక్కడున్నా వారి ఆత్మ శాంతించాలని తెలిపినారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ నాంపల్లి లింగయ్య మాజీ ఉపసర్పంచ్ దండిగ నాగరాజు గడ్డం యాదగిరి కంకణాల శేఖర్ రెడ్డి నాంపల్లి నరసింహ బెజ్జంకి శంకరాచారి మేకల లింగయ్య కల్లూరి శ్రీనివాస్ తోటకూరి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

## సన్మాన కార్యక్రమం




**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 28:** రామన్నపేట నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ సభ్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి.మజీద్, ఉపాధ్యక్షులుగా బాలరాజు,జనరల్ సెక్రటరీ గా యాదాసు యాదయ్య ఎన్నికైనందున రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ జమీరుద్దీన్ ఆధ్వర్యంలో షాలువాలతో సత్కరించి, పూలదండలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట సర్పంచ్ గరిక సత్యనారాయణ,ఉప సర్పంచ్ మోటె రమేష్,గోదాసు పృథ్వీరాజ్,డీసీసీబీ డైరెక్టర్ జెల్ల వెంకటేశం,మాజీ ఎంపీటీసీలు సాల్వేరు అశోక్,వనం చంద్రశేఖర్, వార్డు సభ్యులు అబ్దుల్ వాహిద్ మహమ్మద్,కొమ్ము శేఖర్,కొమ్ము రామస్వామి,సుదర్శన్,కందుల సాయి,గొరిగే శేఖర్,రామన్నపేట సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఎండీ నిజాముద్దీన్,సీనియర్ నాయకులు ఎండీ నాసర్,మైనారిటీ నాయకులు ఎండీ తాహిర్,గొలుసుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పిట్టకాల బోడ్ తండాలో ఈజిఎస్ పిసి రోడ్ల పనుల ప్రారంభం

- పిట్టకల్ బోడ్ తండా సర్పంచ్ బాధవత్ సూర్య నాయక్





**తొలి అక్షరం /నెక్కొండ మార్చి 28:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పిట్టకాల బొడ్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ కింద రోడ్డు నుండి మెయిన్ రోడ్డు నుండి ఇస్లావత్ శంకర్ ఇంటి వరకు 5లక్షల రూపాయల సి సి రోడ్డు మంజూరు కాగా కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన పిట్టకల్ బోడ్ తండా సర్పంచ్ బాధవత్ సూర్య నాయక్, ఉప సర్పంచ్ బాదావత్ రాము, బానోత్ వీరన్న (చిన్న ) గుగులోతు మామోజీ, బానోతు వీరన్న, వార్డ్ మెంబర్ ఠాగూర్ నెహ్రు ,బాదావత్ బిచ్చు,మాజీ ఉపసర్పంచ్ వీరన్న, భూక్య మధు దుడిమెట్ల రాజు,రెడ్లవాడ గ్రామ పార్టీ అధ్యక్షులు రావుల రాజు, నెహ్రు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు ఎన్నో ఏండ్లనుండి మా తండా ప్రజల చిరకాల కోరిక సి సి రోడ్డు దీన్ని దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే మాధవరెడ్డి 5లక్షల రోడ్డు మంజూరు చేయించినందుకు వారికి ఎప్పుడు ఋణపడి ఉంటాము అని తెలుపుతు హృదయ పూర్వక ధన్యవాదములు ఇందుకు సహకరించిన టీపీసీసీ సభ్యులు రంజిత్ అన్న కు, మార్కెట్ చైర్మన్ హరీష్ రెడ్డి కీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ అన్న కు హృదయ పూర్వక ధన్యవాదములు.

## 30న ఖమ్మం కలెక్టరేట్ వద్ద ధర్నా

**తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం**



**తొలి అక్షరం/ఏన్కూర్ మార్చి 28:** జిల్లాలో గిరిజనుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన ఖమ్మం కలెక్టరేట్ వద్ద భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు.జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. గిరిజనుల అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలు పెండింగ్‌లో ఉండటంతో ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొన్నదన్నారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి క్రింది డిమాండ్‌లను నెరవేర్చాలని గిరిజన సంఘం డిమాండ్ చేసింది: ప్రధాన డిమాండ్‌లు: ఖమ్మంలో ఐటీడీఏ వెంటనే ఏర్పాటు చేయాలి.ఖమ్మం, వైరాలో అసంపూర్తిగా ఉన్న గిరిజన భవనాలకు నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలి.గిరిజన విద్యార్థులు, నిరుద్యోగులకు ఎంప్లాయిమెంట్ బోర్డు ఏర్పాటు చేయాలి.బెస్ట్ అవైలబుల్ పథకం కింద గిరిజన విద్యార్థులకు పెండింగ్ స్కాలర్షిప్‌ను వెంటనే విడుదల చేయాలి.గిరిజన నిరుద్యోగులకు మంజూరైన ట్రై కార్ పెండింగ్ రుణాలను వెంటనే విడుదల చేయాలి.ఈ డిమాండ్‌లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమంలో గిరిజనులు, ప్రజా ప్రతినిధులు,విద్యార్థులు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు.

# జాతీయ లోక్ అదాలత్ విజయవంతం

**200 క్రిమినల్ కేసులు, 5 సివిల్ కేసులు, 616 డ్రంక్ అండ్ కేసులు,**

**8 బ్యాంకు కేసుల పరిష్కారం**

**అందరినీ అభినందించిన 16వ అదనపు జిల్లా న్యాయమూర్తి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ స్వాతి రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి 28:** సివిల్, క్రిమినల్, బ్యాంకు, డ్రంక్ అండ్ డ్రైవ్, మరియు పిట్టి కేసుల పరిష్కారం దిశగా సాగిన లోక్ అదాలత్ కార్యక్రమం అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ స్వాతి రెడ్డి ఆదేశాలతో ప్రారంభమై ఈరోజు సాయంత్రం ముగిసింది. లోక్ అదాలత్ కార్యక్రమంలో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ స్వాతి రెడ్డి తో పాటు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మల్యాల సాహితి, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రవీణ్ కుమార్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పట్టణ న్యాయవాదులు, పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రాజీమార్గమే రాజమార్గంగా సాగిన లోక్ అదాలత్ కార్యక్రమంలో 200 క్రిమినల్ కేసులు, 616 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, 5 సివిల్ కేసులు, 8 బ్యాంకు కేసులు పరిష్కరించబడినట్లు మండల న్యాయ సేవాధికార సంస్థ విభాగం తెలిపింది. లోక్ అదాలత్ కార్యక్రమం సందర్భంగా కేసుల పరిష్కారానికి చొరవ చూపిన న్యాయవాదులను మరియు పోలీసులను, కోర్టు సిబ్బందిని, కక్షిదారులను 16వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ స్వాతి రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బీరంగూడ జగన్మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు సబియా సుల్తానా, ప్రధాన కార్యదర్శి సిహెచ్ శ్రీనివాసమూర్తి, లైబ్రరీ సెక్రటరీ కోటి జయమ్మ, కోశాధికారి రహీముద్దీన్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ శంకర్, మాజీ ప్రధాన కార్యదర్శి గుండుబావి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ న్యాయవాది చెంది మహేందర్ రెడ్డి, టి ఆంజనేయులు గౌడ్, చెట్ల శంకర్, గోపాల చారి గంతల నాగరాజు, సయ్యద్ ఖలీల్, బ్యాంకు అధికారులు మరియు సిబ్బంది, కోర్టు పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## 16వ జిల్లా అదనపు జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ స్వాతి రెడ్డిని కలిసిన నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బీరంగూడ జగన్మోహన్ రెడ్డి

- **జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మల్యాల సాహితిని మర్యాదపూర్వకంగా కలిసిన బీరంగూడ జగన్మోహన్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు**





**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి 28:** ఐదవ సారి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికై, బార్ అసోసియేషన్ చరిత్ర తిరగరాసిన నూతన అధ్యక్షుడు బీరంగూడ జగన్మోహన్ రెడ్డి ఈరోజు నూతన కమిటీ సభ్యులతో కలిసి కోర్టు కాంప్లెక్స్ లో 16వ జిల్లా అదనపు జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ స్వాతి రెడ్డిని, జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవిని, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మల్యాల సాహితిని మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛంతో సన్మానించగా న్యాయమూర్తులు నూతనంగా ఏర్పడిన కమిటీ అధ్యక్షులు బీరంగూడ జగన్మోహన్ రెడ్డి తో పాటు కమిటీ సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి తో పాటు ఉపాధ్యక్షురాలు సబియా సుల్తానా, ప్రధాన కార్యదర్శి సిహెచ్ శ్రీనివాసమూర్తి, సహాయ కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్, కోశాధికారి రహీముద్దీన్, లైబ్రరీ సెక్రటరీ జయమ్మ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ ద్యాగ శంకర్, ఎగ్జిక్యూటివ్ నెంబర్స్ రూప్ సింగ్, పబ్బే శ్రీశైలం, గణేష్ తదితరులు న్యాయమూర్తులను మర్యాదపూర్వకంగా కలుసుకోగా న్యాయమూర్తులు అందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఇందిరమ్మ ఇళ్లు

- **ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన వెలిజర్ల గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్**



**తొలి అక్షరం/షాద్ నగర్,మార్చి 28:** ప్రజా ప్రభుత్వం పటిష్టంగా అమలు చేస్తున్న 99 ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంజూరు చేసిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను గ్రామ పాలకవర్గం సభ్యులు సర్పంచ్ ఆర్ బాబు నాయక్, ఉప సర్పంచ్ దొడల వెంకటేష్ యాదవ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి పనులను ప్రారంభించారు. గృహ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులకు శ్రీకారం చుట్టారు.పేదల సొంతింటి కలలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ....గ్రామంలోని అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గృహ నిర్మాణ పనులను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేసి, లబ్ధిదారులు తమ సొంత ఇళ్లలో నివసించేలా చూడాలని అన్నారు.పేదల గృహ అవసరాలను తీర్చడంలో ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా గ్రామాభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న ఇతర సంక్షేమ పథకాలను కూడా వినియోగించుకుని కుటుంబాల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి యాదయ్య, డిప్యూటీ సర్పంచ్ డాక్టర్ దోడోల వెంకటేష్ యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కటికెల తిరుపతి యాదవ్, జాంగారి రవి అదే విధంగా వార్డు మెంబర్లు తుప్పరి రమేష్, కావలి లక్ష్మయ్య, వెంకటయ్య నాయక్, రవి నాయక్, వనజాకుమార్( టీకేఆర్), ప్రవళిక మహేష్, అనిత ఆచారి మరియు కావాలి యాదయ్య, కావాలి నర్సింలు(కె వి ఎం), యాదయ్య ముదిరాజ్, అనిమి బాల రాజ్ గౌడ్, తుప్పరి రమేష్, తూర్పాటి శ్రీశైలం, మల్లేష్, శంకర్ పాల్గొన్నారు.

## శ్రీ రామాలయంలో భక్తి పరవశంలో

# శ్రీరామనవమి వేడుకలు

- **ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ దంపతులు**







**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని హనుమకొండలో భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఎన్పిడీసీఎల్ సిఎండీ వరుణ్ రెడ్డి తో కలిసి రెవెన్యూ కాలనీలోని శ్రీరామాలయాన్ని సందర్శించారు.ఆలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేదమంత్రాల నడుమ నిర్వహించిన ఈ పూజల్లో పాల్గొన్న కలెక్టర్ దంపతులు,ప్రజల సంక్షేమం,శాంతి,సౌభ్రాతృత్వం కోసం దేవుడిని ప్రార్థించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..శ్రీరామనవమి పండుగ మనకు ధర్మం,న్యాయం,సత్యనిష్ఠ వంటి విలువలను గుర్తుచేస్తుందని అన్నారు.భగవాన్ శ్రీరాముని ఆదర్శాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని సూచించారు.సమాజంలో పరస్పర గౌరవం,ఐక్యత,సౌహార్దత పెంపొందించుకోవాలని కోరారు.పండుగ సందర్భంగా ఆలయానికి భారీగా తరలివచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.స్వచ్ఛత,భద్రత, తాగునీటి వంటి సౌకర్యాలను సమకూర్చినట్లు వివరించారు.భక్తులు భక్తి భావంతో క్రమశిక్షణతో పూజల్లో పాల్గొని పండుగను ఆధ్యాత్మికంగా జరుపుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,అధికారులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా వికలాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు రావాలి

- **చదువుతోనే సమాజంలో గుర్తింపు సాధ్యం**
- **స్ఫూర్తి అవార్డులతో మహిళా వికలాంగుల సన్మానం**





**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి 28:** మహిళా వికలాంగులు సమాజంలో ఉన్న అసమానతలను ధైర్యంగా ఎదుర్కొని ఆత్మవిశ్వాసంతో ముందుకు రావాలని ఎల్ఐసీ కమ్యూనిటీ కోఆర్డినేటర్ సుబ్రహ్మణ్యం సూచించారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పిఆర్డీ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా వికలాంగుల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఎల్ఐసీ మరియు రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న 10 మంది మహిళా వికలాంగులకు ‘స్ఫూర్తి అవార్డులు’ అందజేశారు. కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక ప్రదర్శనలు, ఆటపాటలు నిర్వహించి ఉత్సాహభరిత వాతావరణం సృష్టించారు.ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ...వికలాంగులపై కొనసాగుతున్న వివక్షతను అధిగమించాలంటే చదువు కీలకమని అన్నారు. విద్య ద్వారానే సమాజంలో గౌరవం, గుర్తింపు లభిస్తుందని తెలిపారు.వికలాంగుల్లో అపారమైన ప్రతిభ దాగి ఉందని, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు టి.జ్యోతి మాట్లాడుతూ... మహిళా వికలాంగులపై జరుగుతున్న వేధింపులు, వివక్షతను అరికట్టేందుకు ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.సంక్షేమ పథకాలలో మహిళా వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎన్పీఆర్డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.అడివయ్య మాట్లాడుతూ వికలాంగుల హక్కుల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు.పెన్షన్ పెంపు, కొత్త పెన్షన్ల మంజూరు వంటి అంశాలను తక్షణమే అమలు చేయాలని కోరారు.ప్రముఖ వైద్యురాలు డాక్టర్ నళిని మాట్లాడుతూ...మహిళా వికలాంగుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమం సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె వెంకట్, కోశాధికారి ఆర్ వెంకటేష్, ఉపాధ్యక్షులు కె యశోద, అరిఫా, స్వామి, ఉపేందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు శశికల,సాయి గీత, లలిత, భాగ్యలక్ష్మి, లలిత, రాధమ్మ, షాహిన్ బేగం, భాగయ్య, చంద్రమోహన్, ఎన్ పి ఆర్డీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి,మేరీ, మల్లెపు నరసింహ, చెన్నయ్య, రాజు, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి బానోతు స్నితికకు నివాళులు

**- అర్పించిన నర్సంపేట టీపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి**



**తొలి అక్షరం / నెక్కొండ మార్చి 28:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పత్తిపాక తండాకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బానోతు గోపి వారి మనవరాలు బానోతు స్నితిక అనారోగ్యంతో మృతి చెందగా పూల మాల వేసి నివాళులు అర్పించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడ్య తిరుమల్,నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, ఎన్ ఎస్ యు ఐ బోడ శ్రీకాంత్ నెక్కొండ తండా సర్పంచ్ బానోతు రవి, ప్రవీణ్ ఉసిల్లపాటి రాజు,బొల్లబోయిన రమేష్ ,సురేష్ విజయ్, మహేందర్ తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ గంటలోనే అప్పగింత



**తొలి అక్షరం/నర్సింహుల పేట,మార్చి 28 :** సంతలో పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను నర్సింహులపేట పోలీసులు గంటలోనే గుర్తించి బాధితుడికి తిరిగి అందజేశారు. కొమ్ములవంచ గ్రామానికి చెందిన విజయేందర్ ఫోన్ పోగొట్టుకోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా, సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో ఎస్ఐ సురేష్, బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ తిరుమలేష్ వేగంగా స్పందించి ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కౌన్సిలర్ “అప్పి“ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి 28:** షాద్ నగర్ మున్సిపాలిటీ 27 వార్డు కౌన్సిలర్ మురళీ మోహన్ (అప్పి) జన్మదిన సందర్భంగా షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ కార్యాలయంలో మురళీ మోహన్(అప్పి) శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, కౌన్సిలర్లు పెంటయ్య, రాజు నాయక్, దిలీప్, చందు, అనిల్, పరమేశ్వర్, అక్రం, సాయి కుమార్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించాలి



**తొలి అక్షరం/గంగాధర మార్చి 28:** కరీంనగర్ జిల్లా కరీంనగర్ లో ఈరోజు సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని ఉమ్మడి జిల్లా నీటి సంఘాల ఫోరం మాజీ అధ్యక్షులు బి రెడ్డి కరుణాకర్ రెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పి రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ ఇప్పటివరకు ఎన్నికలు నిర్వహించలేదని ఇప్పటికైనా స్థానిక సంస్థలతోపాటు నీటి సంఘాల ఎన్నికల నిర్వహించాలని ఉమ్మడి జిల్లాలో 525 నీటి సంఘాలు ఉన్నాయని అప్పటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలో 1997లో నీటి సంఘాలను ఏర్పాటు చేసి 100 ఎకరాల ఆయకట్టు ఉన్న నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించిందని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారులకు వచ్చిన తర్వాత 2008లో దానికి కాలపరిమితి మూడు సంవత్సరాలకు పెంచిందని దాని తర్వాత రెండు సంవత్సరాలు 2013 డిసెంబర్ 31 వరకు పొడిగించిందని దాని తర్వాత స్పెషల్ ఆఫీసర్లను నియమించారు నియమించడం వల్ల సాగునీటి నిర్వహణపై పట్టింపు లేకుండా పోయిందని ఇప్పటికైనా ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలని కోరారు.

# బిజెపి పాలిత ప్రాంతాల్లో మహిళలకు రక్షణ కరువు...

## తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ






**తొలి అక్షరం/ హన్మకొండ ప్రతినిధి:** బిజేపి కి చెందిన 44 మంది ఎంపీలు,ఎమ్మెల్యేలు అత్యాచార,లైంగిక వేధింపుల కేసుల్లో ఉన్నారనీ హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అన్నారు.చెందిన 44 మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు అత్యాచార,లైంగిక వేధింపుల కేసుల్లో ఉన్నారని,ఈ ఆరోపణలపై రాజకీయ రక్షణ కింద ఆయా నేతలకు బి జే పి రక్షణ కల్పిస్తోందని ఎరాబెల్లి స్వర్ణ ఆరోపించారు.మహిళలు అంటే గౌరవం లేని పార్టీ బిజేపి దేశంలో నేతలకు మహిళలకు గౌరవం లేకుండా పోతుంది.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ మహిళకు గౌరవం ఇవ్వాలని అంటారు.మహిళల సంరక్షణ గురించి మాట్లడుతుతారు.దేశంలో మహిళల మీద జరుగుతున్నా దాష్టీకాల మీద మాత్రం పెదవి విప్పరు. మహిళా మంత్రులు మౌనంగా ఉంటారు,కేంద్రం సహా బిజేపి అధికారంలో ఉన్న రాష్ట్రాలలో కొందరు మంత్రుల వ్యవహారం ఆందోళన కలిగిస్తుంది.బేటీ బచావో బేటి పడావో కార్యక్రమం ప్రరంభించినప్పుడ్డు వంద కోట్లకు పైగా హోర్డింగ్లు ప్రకటన ఖర్చు చేసారు. బిడ్డలకు కష్టం వచ్చినప్పుడు మాత్రం ఎవరు పట్టించుకోరు.గోవాలో బి జే పి కౌన్సిలర్ కొడుకు చిన్నపాటి బాలికలను అత్యాచారానికి గురి చేసిన కేసు,మహారాష్ట్రలో 58 మంది మహిళలను అత్యాచారానికి గురి చేసిన అశోక్ ఖరత్ కేసు,ఉత్తరాఖండ్ అంకితా భండారీ హత్య కేసు, ఉన్నావ్ అత్యాచార కేసు,హిమాచల్ ప్రదేశ్‌లో ఒక ఎమ్మెల్యే మైనర్‌తో అత్యాచారానికి పాల్పడిన కేసు,హర్యానా మహిళా కోచ్‌ను వేధింపులకు గురి చేసిన సంధీప్ సింగ్ కేసు వంటి ఉదాహరణలు ఇస్తూ,ఈ కేసుల్లో జే జే పి రాజకీయ రక్షణ కల్పిస్తోంది.గుర్మీత్ రామ్ రహీమ్‌కు పరోల్ మంజూరు చేయడం, బిల్కిస్ బానో కేసులో దోషులకు క్షమాబిక్ష ఇవ్వడం వంటి ఎన్నో కేసులు ఉన్నాయి.జే డి (ఎస్) మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణాపై ఆరోపణలు ఉన్నప్పటికీ, ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచారంలో అతనికి మద్దతు ఇచ్చారు.కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ, దోషి జెఫ్రీ ఎప్‌స్టీన్ మధ్య ఉన్న సంబంధాలు ఈ విషయంపై పార్లమెంటులో చర్చ జరగకపోవడం విచారంకరం.ప్రధానితో సంబంధం ఉన్న మహిళల గురించి కపిల్ మిశ్రా,సుబ్రమణియన్ స్వామి చేసిన ఆరోపణలు బిజెపి ఎంపి సుబ్రమణ్య స్వామి కొంతమంది మహిళలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో అక్రమ సంబంధం వల్లనే ఎంపిలుగా,మంత్రులుగా ఎదిగారని ఆరోపించారు.బి జే పి నేత సుబ్రమణియన్ స్వామి మహిళల గురించి సీరియస్ ఆరోపణలు చేసినప్పటికీ, ప్రధాని, పాలక పార్టీ, ప్రభుత్వం ఎవరూ స్పందించడం లేదు.సీనియర్ దీజీపీ నేత సుబ్రమణియన్ స్వామి మహిళా ఎంపీల గురించి చేసిన వ్యాఖ్యలు చాలా సీరియస్. అయినా ఇప్పటివరకు ఆ ఆరోపణలపై ఏ విచారణ జరగలేదు. ప్రభుత్వం, బి జే పి, మహిళా ఎంపీలు ఇందుకు స్పందించకపోవడం విచిత్రం"ప్రధాని మోదీ నియోజకవర్గం వారణాసిలో గత ఏడాది 1686 మహిళలపై నేరాలు జరిగాయని, ఇది పాలన వైఫల్యానికి నిదర్శనం.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, మంత్రుల పరిస్థితి రేపిస్తులను వెనుకేసుకురావడ, విద్వేషాలు రెచ్చగొట్టెలా మతపరమైన స్టేట్మెంట్లు ఇవ్వడం బిజేపి లోని కొందరు ప్రజాప్రతినిధులకు పరిపాటిగా మారింది.ఇలాంటి చర్యలు, విధానాలతో అధికారం చేపట్టాలని, ఉన్న అధికారాన్ని కాపడుకోవాలని బిజేపి భావిస్తుంది.లైంగిక నేరాల ఆరోపణలు ఎంపీలు,ఎమ్మెల్యేలపై ఉన్నా, వారిని రక్షించే ధోరణి దీజీకి ఉందని,రాజకీయ ప్రయోజనాల కోసం వారిని కాపాడుతున్నారని ఎర్రబెల్లి స్వర్ణ ఆరోపించారు.మహిళలు మరియు బాలికలపై పెరుగుతున్న నేరాలు, అలాగే కొన్ని కేసుల్లో నిందితులకు కేంద్రం లోని బిజేపి ప్రభుత్వం రక్షణ లభిస్తున్నట్లు కనిపిస్తున్న పరిస్థితులపై ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అత్యవసరంగా సర్కులర్ జారీ చేయడం జరిగింది.కేంద్రంలో బిజేపి చేస్తున్న అరాచకాలను చూపిస్తూ జిల్లాలలో ప్రెస్ మీట్ పెట్టాలని,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు అన్ని జిల్లాలలో ప్రెస్ కాన్ఫరెన్స్ లు నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు నీలం పద్మ,బంక సరళ,సునావత్ రాధా,రాష్ట్ర జిల్లా మహిళా నాయకులు,మండల, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముడి పయనం..

**• పులకించెను పుర ప్రపంచం.. • కొత్తూరులో అర్ధరాత్రి వరకు శోభాయాత్ర.. • అలరించిన చిన్నారుల కూచిపూడి నృత్యం.. • పెద్దల చేతుల మీదుగా చిన్నారులకు బహుమతులు అందజేసిన దాత సిటీ కేబుల్ వెంకటేష్**






**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి 28:** పురపాలక కేంద్రంలో నవమి వేడుకలను పురస్కరించుకొని జగదభిరాముడి కళ్యాణం అంగరంగ వైభవంగా సాగింది. సాయంత్రం పురవీధుల గుండా శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయుడి విగ్రహాలను ఊరేగించారు. వాడవాడలో భక్తులు ఎదురెళ్లి దర్శించుకున్నారు. నాట్య శ్రీ కళామండలి నిర్వాహకురాలు శ్రీజ ఆధ్వర్యంలో చిన్నారులు కూచిపూడి నృత్యంతో అలరించారు. ప్రారంభం నుంచి ముగింపు వరకు ఈ చిన్నారుల సేవను గుర్తిస్తూ స్థానిక సిటీ కేబుల్ వెంకటేష్, గ్రామ పెద్దలు సుదర్శన్ గౌడ్, మాసుల లక్ష్మయ్య, అంజయ్య, నాగరాజు చారి, రాజశేఖర్ రెడ్డి, రవి నాయక్, వాటర్ మల్లేష్, ఆంజనేయులు గౌడ్, శ్రీను చారి, జి. రవి , బాలు, మాసుల రామ కృష్ణ ముదిరాజ్, అనిల్, చేతుల మీదుగా చిరు కానుక లను అందించి ఘనంగా సత్కరించారు.ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజు శర్మ, గణేష్ యాదవ్, బాలు, మాసల సురేందర్, నరసింహ గౌడ్, వెంకన్న, అనిల్,మురళి, ఉదయ్, రామ్‌జీ, ధీరజ్ పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**తొలి అక్షరం/ నర్సింహులపేట మార్చి 28 :** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఆదేశాల మేరకు పోలీసులు చేపట్టిన 'అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా శనివారం నర్సింహులపేట మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో సాయి సిరి ఆప్టికల్స్ శరత్ మాక్స్ విజన్ ఐ కేర్ హనుమకొండ వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్సై మాలోత్ సురేష్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రైవింగ్ సమయంలో స్పష్టమైన చూపు అత్యంత కీలకమని కంటి సమస్యలు ఉంటే ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఎస్సై తెలిపారు.ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, డిఫెన్సివ్ డ్రైవింగ్ ద్వారా ప్రమాదాలను అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎనగందుల సంతోష్ కుమార్,నవీన్, జీవన్,రాజు మహేందర్, ఆటో, ట్రాక్టర్ యూనియన్ డ్రైవర్లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# జిల్లాలో వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్‌కు ఎలాంటి కొరత లేదు.. ప్రజలు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి 28:** రంగారెడ్డి జిల్లాలో వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ సరఫరా వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని మినీ సమావేశ మందిరం నందు సివిల్ సప్లై అధికారులు, గ్యాస్ ఏజెన్సీలు, పెట్రోల్ బంకుల నిర్వహకులతో జిల్లాలో గ్యాస్ పెట్రోల్, డీజిల్ సరఫరా, వినియోగంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్యాస్ సరఫరాకు ఎటువంటి కొరత లేదని, తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు అనవసర ఆందోళనకు గురికాకుండా, అవసరాన్ని బట్టి సమయానికి గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. జిల్లాలో గ్యాస్ వినియోగదారులు తరచు గా అవసరం లేకుండా బుకింగ్‌లు చేయడం వల్ల సరఫరా వ్యవస్థపై అనవసర ఒత్తిడి ఏర్పడుతుందని తెలిపారు. గ్యాస్ బుకింగ్ చేసిన తర్వాత, సంబంధిత ఏజెన్సీలు వినియోగదారుల ఇళ్ల వద్దకే సిలిండర్‌ను సరఫరా చేస్తాయని తెలిపారు. ఎవ్వరూ గ్యాస్ ఏజెన్సీలు లేదా గోదాముల వద్దకు స్వయంగా వెళ్లి వేచి ఉండవద్దని స్పష్టం చేశారు. షెడ్యూల్ ప్రకారం వినియోగదారుల తేదీ వచ్చినప్పుడు గ్యాస్ సిలిండర్‌ను తప్పనిసరిగా ఇంటి వద్దకే అందజేస్తామని హామీ ఇచ్చారు.జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలు కొరత లేదని, ప్రజలు పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరి కొరత ఉన్నదని సమస్యలు సృష్టించకుండా, అధిక మోతాదులో తీసుకొని ఇండ్లలో నిల్వ చేసుకోవద్దని, దాని ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున ప్రజలు అవసరానికి మాత్రమే తీసుకోవాలని సూచించారు. పెట్రోల్ బంకుల నిర్వహకులు వాహనాలలో మాత్రమే పెట్రోల్, డీజిల్ వేయాలని, క్యాన్స్ లో, బాటిల్స్ లో వేయరాదని, ప్రజలకు అవగాహన కల్పించాలని, స్కూల్, ఆసుపత్రి వంటి ప్రాధాన్యత కలిగిన వాహనాలకు సరఫరాలో అంతరాయం కలుగకుండా చూడాలని, గ్యాస్, పెట్రోల్, డీజిల్ నిల్వలు సరిపడా ఉన్నాయని, సరఫరాలో ఎలాంటి సమస్యలు లేవని ప్రజలకు గ్యాస్ ఏజెన్సీలు, పెట్రోల్ బంకుల నిర్వహకులు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా ప్రజలకు మరోసారి తెలియజేయునది ఏమనగా, గ్యాస్, పెట్రోల్, డీజిల్ సరఫరా నిరంతరంగా కొనసాగుతున్నందున ఎటువంటి ఆందోళన అవసరం లేదు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో సరఫరా సక్రమంగా కొనసాగుతోంది. కాబట్టి ప్రజలు అపోహలు, వదంతులను నమ్మకుండా ప్రశాంతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి, జిల్లా సివిల్ సప్లై అధికారి వనజాత, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు రామేశ్వరి దేవి, కేషు రామ్, వ్యవసాయ శాఖ అధికారి ఉషా, గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు, పెట్రోల్ బంకుల నిర్వహకులు పాల్గొన్నారు.

# పశువులకు 'గాలికుంటు' టీకాలు తప్పనిసరి: సర్పంచ్ ముత్తినేని యాకలక్ష్మి




**తొలి అక్షరం /పెద్ద వంగర మార్చి 28:** పశువులకు సోకే ప్రమాదకరమైన గాలికుంటు వ్యాధి నివారణకు రైతులు తమ పశువులన్నింటికీ తప్పనిసరిగా టీకాలు వేయించాలని గంట్లకుంట సర్పంచ్ ముత్తినేని యాకలక్ష్మి, ఉప సర్పంచ్ వెంకన్న పిలుపునిచ్చారు. శనివారం గంట్లకుంట గ్రామంలో నిర్వహించిన ఉచిత టీకా కార్యక్రమంలో వారు పాల్గొని పశువులకు టీకాలు వేయించారు.ఈ సందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ రైతులకు పలు కీలక సూచనలు చేశారు:టీకా ప్రక్రియను ఎండ తీవ్రత పెరగకముందే, ఉదయం 9 గంటలలోపు పూర్తి చేయాలి.టీకాలను ఎల్లప్పుడూ 2ళీజ నుండి 8ళీజ ఉష్ణోగ్రత మధ్య ఇగ్లూ బాక్సుల్లో భద్రపరచాలి. వ్యాధి వ్యాప్తి చెందకుండా ఉండటానికి ప్రతి పశువుకు వేర్వేరు సూదులు వాడాలి. అలాగే ప్రతి ఐదు పశువులకు ఒక కొత్త సిరంజిని ఉపయోగించాలి.**ఎప్పుడు టీకా వేయకూడదు?** 3 నెలల లోపు వయసున్న దూడలకు టీకా వేయరాదు. చూడి (గర్భం) తో ఉన్న పశువులకు చివరి మూడు నెలల కాలంలో టీకా ఇవ్వకూడదు.ఇప్పటికే అనారోగ్యంతో ఉన్న పశువులకు టీకా వేయరాదని డాక్టర్ సూచించారు. ఏవైనా కారణాల వల్ల మిగిలిన పశువులకు మరుసటి రోజు టీకా ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. గాలికుంటు వ్యాధి వైరస్ ద్వారా గాలి, నీరు, మేత మరియు పనిముట్ల ద్వారా వేగంగా వ్యాపిస్తుందని రైతులను అప్రమత్తం చేశారు. లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది మరియు స్థానిక పాడి రైతులు పాల్గొన్నారు.

# తండా సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తా: జాటోత్ కుమార్ బృందానికి ఝాన్సీ రెడ్డి హామీ



**తొలి అక్షరం/పెద్దవంగర మార్చి 28 :** మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం, పోచంపల్లి గ్రామ పరిధిలోని రాజామాన్సింగ్ తండా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా శనివారం కీలక సమావేశం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి జాటోత్ కుమార్ ఆధ్వర్యంలో నాయకులు హైదరాబాద్‌లోని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించి, తండాలో నెలకొన్న పలు సమస్యలను వివరించారు.తండాలో మౌలిక సదుపాయాల కల్పనపై జాటోత్ కుమార్ ప్రత్యేకంగా చర్చించారు. ముఖ్యంగా:ప్రధాన మరియు అంతర్గత రోడ్ల నిర్మాణం.సురక్షిత తాగునీటి సౌకర్యం కల్పించడం.అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల మంజూరు.తండా ప్రజల చిరకాల కోరికలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని వారు విన్నవించారు. ఝాన్సీ రెడ్డి నాయకుల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించారు. రాజా మాన్సింగ్ తండా అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం ఉంటుందని, సంబంధిత అధికారులతో మాట్లాడి నిధుల మంజూరుకు, సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తండా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కనకగిరి మిషన్ భగీరథ ప్లాంట్ నిలిచివేత

**ప్రజలకు తక్షణ నీటి సదుపాయం**

**మున్సిపాలిటీ చైర్మన్ మోహన్ నాయక్**

**తక్షణ చర్యలు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా**

**మరమ్మత్తులపై చైర్మన్ స్వయంగా పర్యవేక్షణ**

**నీటి విడుదలకు సిద్ధం**



**తొలి అక్షరం/కల్లూరు, మార్చి 28 :** నాలుగు మండలాలకు తాగునీరు సరఫరా చేసే కనకగిరి మిషన్ భగీరథ వాటర్ ప్లాంట్ గత నాలుగు రోజులుగా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వేసవికాలం తీవ్రత పెరుగుతున్న వేళ నీటి కొరత మరింత పెరగడంతో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఈ సమస్యపై స్పందించిన కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ శనివారం తక్షణ చర్యలు చేపట్టి ప్రజలకు ఉపశమనం కల్పించారు.సమస్య తీవ్రతను గుర్తించిన చైర్మన్, తల్లాడ మండలం గూడూరులో ఉన్న మిషన్ భగీరథ ప్లాంట్‌ను స్వయంగా సందర్శించి మరమ్మత్తుల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, పనులను వేగవంతం చేసి వీలైనంత త్వరగా నీటి సరఫరా పునరుద్ధరించాలని ఆదేశించారు. అధికారులు స్పందిస్తూ మరమ్మత్తులు పూర్తయ్యగానే నీటి సరఫరా ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. డివిజనల్ ఇంజినీర్ హరి తెలిపిన ప్రకారం, ఈరోజు సాయంత్రం నాటికి నీటి విడుదల జరిగే అవకాశం ఉంది అని అన్నారు.ఇదిలా ఉండగా, నీటి కొరతతో ఇబ్బంది పడుతున్న ప్రజలను దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ యంత్రాంగం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసింది. పట్టణంలోని వివిధ వార్డుల్లో వాటర్ ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తూ ప్రజలకు ఉపశమనం కల్పించింది. ముఖ్యంగా 20వ వార్డులో కౌన్సిలర్ గుండ్ల పుల్లారావు ఆధ్వర్యంలో ట్యాంకర్ల ద్వారా నీటి పంపిణీ సమర్థంగా నిర్వహించబడింది. ఈ చర్యలపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్ నాయకత్వాన్ని ప్రశంసించారు. ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి స్పందించడం నాయకుడి బాధ్యత అని, ఆ బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తున్నారని పలువురు అభిప్రాయపడ్డారు. వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు కృష్ణం శెట్టి లక్ష్మీ కొండలు, ఉబ్బన రాంబాబు తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్ చేపట్టిన తక్షణ చర్యలు ప్రజలకు ఆదర్శంగా నిలిచాయని స్థానికులు అభినందించారు.



# కష్టకాలంలో అండగా ఆదర్శ యూత్ దశదిన కర్మలకు ఆర్థిక, ఆహార సహాయం అందజేత



**తొలి అక్షరం/సీరోల్, మార్చి 28 :** చిలుక్కోయలపాడు గ్రామంలో మానవత్వం మరోసారి వెలుగుచూసింది. గ్రామానికి చెందిన భీమనపల్లి వీరన్న ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి మరణంతో కుటుంబం తీవ్ర విషాదంలో ఉండగా, వారి ఆర్థిక పరిస్థితిని గుర్తించిన ఆదర్శ యూత్ సభ్యులు ముందుకు వచ్చి సహాయహస్తం అందించారు.దశదిన కర్మల కోసం కుటుంబానికి భరోసాగా నిలిచిన ఆదర్శ యూత్ సభ్యులు రూ.10,000 నగదు సహాయంతో పాటు యాబై కేజీల బియ్యం అందజేశారు. కుటుంబంపై పడిన ఆర్థిక భారాన్ని కొంతైనా తగ్గించాలనే ఉద్దేశంతో యువత స్వచ్ఛందంగా ఈ సహాయ కార్యక్రమాన్ని చేపట్టడం గ్రామంలో ప్రశంసలు అందుకుంటోంది.గ్రామంలో ఎవరైనా కష్టాల్లో ఉన్నప్పుడు ఆదర్శ యూత్ సభ్యులు ముందుండి సహాయం చేయడం ఆనవాయితీగా మారిందని గ్రామ పెద్దలు తెలిపారు. సామాజిక బాధ్యతతో యువత సేవా కార్యక్రమాలు నిర్వహించడం సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తోందని వారు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా ఆదర్శ యూత్ సభ్యులు మాట్లాడుతూ, కష్టసమయంలో ఒకరికొకరు అండగా నిలవడం మనందరి బాధ్యత అని తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆదర్శ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బాలిన రవికుమార్, ప్రధాన కార్యదర్శి బాలిన గణేష్, ఉపాధ్యక్షులు పసలాది ప్రసాద్, కన్వీనర్ నాగటి ప్రభాకర్, గ్రామ పెద్దలు నాగటి ఉప్పలయ్య, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సురక్షితమైన ప్రయాణం మీ చేతుల్లోనే..: సత్తుపల్లి ఇన్స్పెక్టర్ తుమ్మలపల్లి శ్రీహరి




**తొలి అక్షరం/సత్తుపల్లి, మార్చి 28 :** సురక్షితమైన ప్రయాణం మీ చేతుల్లోనే ఉంటుందని, ఎడమ వైపు నుంచి ఓవర్‌టేకింగ్ చేయడం ప్రమాదకరమని, ఇది రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమవుతుందని సత్తుపల్లి ఇన్స్పెక్టర్ తుమ్మలపల్లి శ్రీ హరి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మూడోవ విడత 'అరైవ్ అలైవ్ ' కార్యక్రమాన్ని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ పర్యవేక్షణలో సింగరేణి కోల్ మైన్ ప్రాంతంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ సీట్‌బెల్ట్ లేకుండా కార్లు నడపడం, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని, ఇవి ప్రాణాపాయానికి దారితీస్తాయని హెచ్చరించారు. ప్రజల భద్రతే లక్ష్యంగా ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, ప్రతి వాహనదారు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని సూచించారు. ఉల్లంఘనలకు పాల్పడే వారిపై మోటార్ వాహన చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా మాత్రమే ప్రమాదాలను నివారించవచ్చని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశంలోనే తిరుగులేని శక్తిగా బిజెపి అవతరించింది..

**- సిద్ధాంతమే బీజేపీకి శ్రీరామరక్ష...**

**- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి శాంతకుమార్**



**తొలి అక్షరం/కరీంనగర్,మార్చ్28:**ఇద్దరు ఎంపీలతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ నేడు దేశాన్ని ఏలుతుందని, వరుసగా 3 సార్లు కేంద్రం లో అధికారం లో వచ్చిందని, దేశంలోనే తిరు శక్తిగా అవతరించిందని, పార్టీ సిద్ధాంతం, జాతీయ వాదమే బిజెపి కి శ్రీరామరక్ష అనిబిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి శాంతకుమార్ అన్నారు. శనివారం రాత్రి ర పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ శిక్షణలో భాగంగా కరీంనగర్ మండలం, నార్త్ జోన్, కొత్తపల్లి బిజెపి శ్రేణుల శిక్షణ శిబిరం జరిగింది. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ సిద్ధాంతం ఎంతో గొప్పదన్నారు.నేషన్ ఫస్ట్.,పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్ సిద్ధాంతం... దేశం కోసం మన పార్టీ ఆలోచించే విధానంతోనే నేడు దేశంలోనే తిరుగులేని శక్తిగా అవతరించిందన్నారు.ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీ, వరల్డ్ లార్జెస్ట్ పార్టీ ఏ అన్నారు. వరుసగా మూడుసార్లు కేంద్రంలో మన మోడీ ప్రభుత్వం ఉందంటే దానికి ప్రధాన కారణం ప్రజల్లో బిజెపి పట్ల ఉన్న అభిమానం నమ్మకమేనన్నారు. ముఖ్యంగా మన పూర్వీకుల పార్టీ భారతీయ జన సంగ్ 1951లో శ్యాం ప్రసాద్ ముఖర్జీ స్థాపించారనీ, ఆయన కూడా హిందూ జాతీయ వాదం, సాంస్కృతిక విలువలు, జాతీయ రక్షణ కోసం ఎంతో కృషి చేశారన్నారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాడ వెంకట్ రెడ్డి తాళ్ల పల్లి శ్రీనివాస్ గౌడ్ ,జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి ,కరీంనగర్ మండలం అధ్యక్షులు మడిషెట్టిసంతోష్ నార్త్ జోన్ అధ్యక్షులు పాదం శివరాజ్ కార్పొరేటర్ సోమిడి వేణు, బండారి వేణు, మీడియా జిల్లా కన్వీనర్ కటకం లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సప్త కళల సింఫనీకి రంగం సిద్ధం నేడే కళా విందు

**ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో సాంస్కృతిక సందడి**

**నృత్యాలు, వినోద ప్రదర్శనలు, మ్యాజిక్‌తో కళాభిమానులకు పండుగ**



**తొలి అక్షరం/ఖమ్మం మార్చి 28 :** ఖమ్మం నగరంలో కళల మహోత్సవానికి వేదిక సిద్ధమైంది. ఫైర్ ప్రార్ధవిక అండ్ పండు ఎంటర్టైన్మెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సప్త కళల సమ్మేళనం" నేడు ఆదివారం సాయంత్రం 6.30 గంటలకు భక్త రామదాసు కళాక్షేత్రంలో ఘనంగా జరగనుంది. కళాభిమానులు, కవులు, ప్రేక్షకులందరికీ ఈ కార్యక్రమానికి ఆహ్వానం పలికారు నిర్వాహకులు.ఈ వేడుకకు ముఖ్య అతిథిగా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు, మిత్ర గ్రూప్ చైర్మన్ కురువెళ్ల ప్రవీణ్ కుమార్ హాజరవుతుండగా, సభకు ఖమ్మం కళాపరిషత్ ప్రధాన కార్యదర్శి వేల్పుల విజేత అధ్యక్షత వహించనున్నారు. విశిష్ట అతిథులుగా ఖమ్మం కళాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ నాగబత్తిని రవి, వివి అప్పారావు, గౌరవ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, బొమ్మ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ గుర్రం కాంతారావు, ట్రస్మా జిల్లా అధ్యక్షులు చెల్లా శేషగిరిరావు, ప్రైవేట్ జూనియర్ కళాశాలల ప్రతినిధి యండి జాఫర్ మతిన్, ట్రస్మా డివిజన్ అధ్యక్షులు కాళ్ల పాపారావు తదితరులు పాల్గొననున్నారు.కార్యక్రమంలో భాగంగా ప్రేక్షకులను అలరించే విధంగా విభిన్న కళారూపాలు ప్రదర్శించనున్నారు. టీవీ, సినీ కళాకారుడు జంక్షన్ శీను జూనియర్ చిరంజీవి డూప్ డాన్స్‌తో పాటు డబుల్ హిట్, హలో మేన్, స్ప్రింగ్ డాన్స్‌లు ఆకట్టుకోనున్నాయి. చెన్నైకు చెందిన కళాకారులు అరుణ్ కుమార్, ప్రభు సైకిల్ రిమ్ డాన్స్, సింగిల్ లెగ్ డాన్స్ వంటి వినూత్న ప్రదర్శనలు ఇవ్వనున్నారు. అలాగే భరతనాట్యం, స్కేటింగ్‌పై భరతనాట్యం, బొమ్మల డాన్స్, తెలంగాణ సాంస్కృతిక ఆటపాటలు, ఫైర్ మ్యాజిక్, జగ్లింగ్, రింగ్ ప్రదర్శనలు ప్రేక్షకులకు కనువిందు చేయనున్నాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూడ "ప్రేక్షక దేవుళ్ల ఆశీస్సులతో ఈ సప్త కళల సమ్మేళనం విజయ వంతం కావాలని ఆశిస్తున్నాం. కళాభిమానులందరూ పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి" అని కోరారు. కళల వైవిధ్యంతో కళాకారుల ప్రతిభకు వేదికగా నిలిచే ఈ వేడుకడ ఖమ్మం నగరానికి సాంస్కృతిక వన్నె చేకూర్చనుంది.

# అసోసియేషన్ అనుమతి లేనిదే కొత్త గోదాములు వద్దు

- కార్పొరేట్ సంస్థల రాకతో చిరు వ్యాపారుల ఉపాధికి గండి
- వరంగల్ స్క్రాప్ మర్చంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏకగ్రీవ తీర్మానం



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),మార్చి28:** వరంగల్-హనుమకొండ- కాజీపేట త్రినగరాల పరిధిలో అసోసియేషన్ అనుమతి లేకుండా నూతనంగా ఎలాంటి పాత సామాన్లు (స్క్రాప్), ఖాళీ సీసాలు, వేస్ట్ పేపర్ గోదాములు లేదా దుకాణాలు ఏర్పాటు చేయవద్దని 'ది గ్రేటర్ వరంగల్ ఓల్డ్ ఐరన్, ఎంప్టీ బాటిల్, వేస్ట్ పేపర్, ప్లాస్టిక్ స్క్రాప్ మర్చంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్' హెచ్చరించింది. శనివారం నగరంలో నిర్వహించిన అసోసియేషన్ ప్రత్యేక సమావేశంలో ఈ మేరకు సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. **వందలాది కుటుంబాల మనుగడ ప్రశ్నార్థకం** ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు పల్లకొండ ప్రభాకర్, ఉపాధ్యక్షులు పాలకుర్తి సారంగపాణి, ప్రధాన కార్యదర్శి కటకం వేణుగోపాల్ తదితరులు మాట్లాడారు. గత కొన్ని దశాబ్దాలుగా ఉమ్మడి వరంగల్ నగరంలో సుమారు 100కు పైగా స్క్రాప్ దుకాణాలు నడుస్తున్నాయని, వీటిపై ప్రత్యక్షంగా, పరోక్షంగా వందలాది కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో వ్యాపారాలు లేక ఇప్పటికే చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "హైదరాబాద్‌కు చెందిన కొన్ని కార్పొరేట్ సంస్థలు, పెద్ద డీలర్లు వరంగల్ మార్కెట్‌పై కన్ను వేశారని, ఇక్కడ పెద్ద ఎత్తున గోదాములు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు మాకు సమాచారం అందింది. వారు వస్తే స్థానిక చిన్న వ్యాపారులు, రవాణా రంగ మిత్రులు, హమాలీలు రోడ్డున పడే ప్రమాదం ఉంది.**అసోసియేషన్ ప్రతినిధులు: అనుమతి తప్పనిసరి.. లేదంటే ఆందోళన** అసోసియేషన్ దృష్టికి రాకుండా ఎవరైనా హోల్‌సేల్ లేదా రిటైల్ దుకాణాలు ఏర్పాటు చేస్తే సహించేది లేదని వారు స్పష్టం చేశారు. వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్, అసోసియేషన్ ఉపాధ్యక్షులు పాలకుర్తి సారంగపాణి మాట్లాడుతూ.. వ్యాపారుల హక్కుల కోసం ఎలాంటి పోరాటానికైనా సిద్ధమని హామీ ఇచ్చారు. ఈ సమస్యను ఇప్పటికే రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు దృష్టికి తీసుకెళ్లినట్లు వారు వెల్లడించారు. ఈ సమావేశంలో కోశాధికారి యాదా విజయ్, ఉప కార్యదర్శి యాదా సత్యం మరియు అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తి ఉత్సాహంతో భద్రాచలం పాదయాత్ర భక్తులకు అన్నదానం

**పేరువంచ గ్రామం నుంచి మహిళా భక్తుల పాదయాత్రకు ఘన స్వాగతం**



**తొలి అక్షరం/కల్లూరు, మార్చి 28 :** మండల పరిధిలో పేరువంచ గ్రామం నుంచి భద్రాచలం దిశగా మహిళా భక్తుల బృందం భక్తి శ్రద్ధలతో పాదయాత్రగా బయలుదేరింది. ఈ సందర్భంగా మార్గమధ్యంలో బూర్గుడెం ముత్యాలమ్మ గుడి వద్ద భక్తులకు ప్రత్యేకంగా భోజన ఏర్పాట్లు చేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని పేరువంచ గ్రామపంచాయతీ 6వ వార్డు సభ్యురాలు జోనబోయిన పుష్పలత, గోపాలరావు ఆధ్వర్యంలో నిర్వహించడం విశేషం. పాదయాత్రలో పాల్గొన్న మహిళా భక్తులు అలసట తీర్చుకునేందుకు ఏర్పాటు చేసిన భోజన వసతిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కొనకళ్ళ తిరుపతిరావు, బడుగు వెంకటేశ్వరావు, జోన బోయిన గోపాలరావు, మట్టెల నరసింహారావు, ఆవుల వేణు తదితరులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు. భక్తుల పట్ల సేవాభావంతో నిర్వహిం చిన ఈ అన్నదానం కార్యక్రమం స్థానికంగా ప్రశంసలు అందుకుంది. పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొ నడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



# వాలీబాల్ నేపథ్యంలో వరుణ్ తేజ్ 'బరి'

# క్లాప్ కొట్టిన పవన్ కల్యాణ్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కథానాయకుడిగా నటిస్తున్న కొత్త సినిమా శనివారం హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైంది. 'బరి' అనే టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముహూర్తపు సన్నివేశానికి ఆయన క్లాప్ కొట్టి సినిమాను లాంఛనంగా ప్రారంభించారు .హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో పూజా కార్యక్రమాలతో ఈ వేడుక జరిగింది. ఈ సినిమాకు వరుణ్ తేజ్ సోదరి నిహారిక కొణిదెల నిర్మాతగా వ్యవహరించడం విశేషం. తన సొంత



నిర్మాణ సంస్థ పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్‌పై ఆమె ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'కమిటీ కుర్రాళ్లు' చిత్రంతో గుర్తింపు పొందిన యదువంశీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలోని వాలీబాల్ క్రీడ ఆధారంగా ఈ సినిమాను హై-వోల్టేజ్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందించనున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది.ప్రస్తుతం వరుణ్ తేజ్ 'కొరియన్ కనకరాజు' అనే హారర్ కామెడీ సినిమా షూటింగ్‌లో చివరి దశలో ఉన్నారు. ఆ ప్రాజెక్ట్ పూర్తయిన వెంటనే 'బరి' చిత్రీకరణలో పాల్గొంటారు. ఈ సినిమాను తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో 2027 సంక్రాంతికి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. మిగిలిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.

# వెంకటేశ్, కల్యాణ్‌రామ్‌తో అనిల్ రావిపూడి కొత్త సినిమా!



వరుస విజయాలతో దూసుకుపోతున్న స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి మరో క్రేజీ ప్రాజెక్టును ప్రకటించారు. విక్టరీ వెంకటేశ్, నందమూరి కల్యాణ్ రామ్ హీరోలుగా ఒక భారీ మల్టీస్టారర్ చిత్రాన్ని తెరకెక్కించనున్నట్టు అధికారికంగా వెల్లడించారు. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్టు చిత్ర యూనిట్ తెలిపింది.

ప్రముఖ నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'భగవంత్ కేసరి', 'మన శంకర వర ప్రసాద్ గారు' వంటి విజయవంతమైన చిత్రాల తర్వాత ఈ సంస్థ నిర్మిస్తున్న మరో భారీ చిత్రమిది. సురేశ్ ప్రొడక్షన్స్, అర్చన ఈ సినిమాను సమర్పిస్తుండగా, జీ స్టూడియోస్ సహ నిర్మాతగా వ్యవహరిస్తోంది. ఈ ప్రాజెక్టుకు తాత్కాలికంగా అనే వర్కింగ్ టైటిల్స్ పెట్టారు.వెంకటేశ్, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో ఇది ఐదో సినిమా కావడం విశేషం. వీరిద్దరి కలయికలో గతంలో వచ్చిన »F2», »F3', 'సంక్రాంతికి వస్తున్నాం', »MSG» వంటి చిత్రాలు బ్లాక్‌బస్టర్లుగా నిలిచాయి. అలాగే, 'పటాస్' వంటి సూపర్ హిట్ తర్వాత కల్యాణ్ రామ్‌తో అనిల్ రావిపూడికి ఇది రెండో సినిమా. దీంతో ఈ కొత్త ప్రాజెక్టుపై అంచనాలు భారీగా పెరిగాయి.

ఈ సినిమాను పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా, అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దుతున్నట్టు చిత్ర వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే పూజా కార్యక్రమాలతో సినిమాను లాంఛనంగా ప్రారంభించనున్నారు.



# కొలిక్కిరాని వివాదం..

## 'జననాయగన్' మరోసారి రిలీజ్ వాయిదా?

తమిళ స్టార్ హీరో విజయ్ నటించిన చిత్రం 'జననాయగన్'. నిజానికి ఈ సినిమా ఈ జనవరిలోనే విడుదల కావాల్సింది. కానీ, కొన్ని కారణాల వల్ల సినిమా విడదుల వాయిదా పడుతూ వస్తుంది. తాజ నివేదికల ప్రకారం ఈ సినిమా విడుదల మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. విజయ్ పుట్టినరోజున ఈ సినిమాను రిలీజ్ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు వార్తలు వచ్చాయి. జూన్ 22న హీరో పుట్టినరోజు కావడంతో ఈ సినిమాను జూన్ 18వ తేదీన విడుదల చేస్తారని అంతా భావించారు. అయితే ఈ తేదీకి కూడా సినిమా రావడం కష్టమే అని తెలుస్తోంది. ఈ సినిమాను నిర్మించిన కెవిఎన్ ప్రొడక్షన్స్ చేతిలో ప్రస్తుతం భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. అందులో యశ్ నటిస్తున్న 'టాక్సిక్' కూడా ఒకటి. ఈ చిత్రం జూన్‌లో విడుదల కానుంది. దీంతో జులైలో 'జననాయగన్'ను రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నారని తెలుస్తోంది.




# పట్టు పరికిణిలో ఆకట్టుకుంటున్న వైష్ణవి చైతన్య!

వైష్ణవి చైతన్య ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసే ఫోటోలకు విపరీతమైన క్రేజ్ ఉంది. తాజాగా ఆమె పట్టు పరికిణి ధరించి దిగిన ఫోటోలు నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి. వెండితెరపై ఎంత గ్లామరస్‌గా కనిపించినా, ఇలాంటి సంప్రదాయ దుస్తుల్లో ఆమెను చూడటం తమకు ఎంతో ఇష్టమని ఫాలోయర్స్ కామెంట్స్ చేస్తున్నారు. కేవలం ఫోటోలతోనే కాకుండా, తన కళ్ళతోనే హావభావాలను పలికిస్తూ కుర్రకారు గుండెల్లో గంటలు కొట్టిస్తోంది. ఈ ఫోటోలు చూస్తుంటే వైష్ణవి తన తదుపరి సినిమాల కోసం ఎంతగా సిద్ధమవుతుందో అర్థమవుతోంది ఆనంద్ దేవరకొండతో మరో క్రేజీ ప్రాజెక్ట్: కెరీర్ విషయానికి వస్తే, వైష్ణవి ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది. 'బేబీ' వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత మళ్ళీ ఆనంద్ దేవరకొండతో కలిసి 'ఏ పిక్' అనే చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమాకు ఆదిత్య హాసన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే వీరిద్దరి కాంబినేషన్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. గత ఏడాది సిద్ధూ జొన్నలగడ్డ సరసన 'జాక్' మూవీలో నటించి మెప్పించిన ఈ భామ, ఇప్పుడు ఈ కొత్త సినిమాతో తన సక్సెస్ గ్రాఫ్‌ను మరింత పెంచుకోవాలని చూస్తోంది.ూశ్రీంశీ =ము౹స -

లగాన్..దంగల్..బుచ్చిబాబు భలే ప్లాన్ చేశాడే! కోలీవుడ్‌లోనూ వైష్ణవి హవా.. వరుస ఆఫర్లు: వైష్ణవి క్రేజ్ కేవలం టాలీవుడ్‌కే పరిమితం కాలేదు. ఇప్పుడు పక్కనే ఉన్న కోలీవుడ్‌లోనూ ఈమె పేరు మారుమోగుతోంది. తమిళ స్టార్ హీరో ఆర్య సరసన ఒక క్రేజీ ప్రాజెక్టులో నటిస్తున్నట్లు సమాచారం. అలాగే హీరో విష్ణు విశాల్ సరసన మరో తమిళ చిత్రంలో నటించే అవకాశం వచ్చినట్లు టాక్ వినిపిస్తోంది. దీనికి సంబంధించి ఇప్పటికే చర్చలు కూడా మొదలయ్యాయని తెలుస్తోంది. ఇవే కాకుండా ఒక సస్పెన్స్ థ్రిల్లర్ మూవీలో కూడా ఆమె కీలక పాత్ర పోషిస్తోంది

# కరుప్పుపై భారీ హైప్.. టెన్షన్ లో ఫ్యాన్స్

సూర్య నటించిన కరుప్పు సినిమా రిలీజ్ కు రెడీ అవుతున్న నేపథ్యంలో, ఈ ప్రాజెక్ట్ చుట్టూ ఆసక్తికరమైన చర్చలు నడుస్తున్నాయి. ముఖ్యంగా ఇది సూర్య కెరీర్‌లో ఒక కీలక మలుపుగా మారుతుందా అనే ప్రశ్న ఇప్పుడు అభిమానుల్లో ఎక్కువగా వినిపిస్తోంది. గత కొన్ని సినిమాలుగా ఆయన చేసిన ప్రయోగాలు విమర్శకుల ప్రశంసలు పొందినా, ఫ్యాన్స్ కోరుకునే సూర్య మాత్రం కనిపించలేదనే భావన ఉంది. ఈ నేపథ్యంలో కరుప్పు ఆ లోటును తీర్చగలదా అన్నది ఇప్పుడు ప్రధాన చర్చాంశంగా మారిందిఈ సినిమాను కేవలం కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా మాత్రమే కాకుండా, ఒక స్పష్టమైన సోషల్ మెసేజ్ తో తెరకెక్కించినట్లు చెప్పడం ఆసక్తిని పెంచుతోంది. ప్రస్తుతం తమిళ సినీ పరిశ్రమలో హీరోలను ఎక్కువగా రౌడీలు లేదా పోలీసులుగా చూపించే ట్రెండ్ పెరిగిందని, దీంతో పాత్రల్లో సహజత్వం, వైవిధ్యం తగ్గిపోయిందని బాలాజీ అభిప్రాయపడుతున్నారు. కరుప్పు ద్వారా సాధారణ మనుషుల కథలను, రోజువారీ జీవితానికి దగ్గరగా ఉండే పాత్రలను తెరపైకి తీసుకురావడానికి బాలాజీ ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది.



## ప్రభాస్ సినిమాలో రోల్..

# విమర్శలపై స్పష్టత ఇచ్చిన నటి రాశి

ప్రభాస్ సినిమాలో నటించడంపై తాను చేసిన వ్యాఖ్యల గురించి సోషల్ మీడియాలో వస్తున్న విమర్శలపై సీనియర్ నటి రాశి స్పందించారు. ప్రభాస్‌కు తల్లి పాత్రలో తప్ప మరే ఇతర పాత్రలోనైనా నటించడానికి సిద్ధమేనని, సోదరి పాత్ర చేయనని తాను చెప్పలేదని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన 'అనుమాన పక్షి' సినిమా ఈవెంట్‌లో ఆమె ఈ విషయంపై మాట్లాడారు.ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో ప్రభాస్ అంటే ఇష్టమని, కానీ ఆయనకు తల్లిగా మాత్రం నటించనని రాశి చెప్పిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై నెటిజన్లు రకరకాలుగా స్పందించడంతో ఆమె ఈ వివరణ ఇచ్చారు. ప్రభాస్ సినిమాలకు గతంలో డబ్బింగ్ చెప్పినా, ఆయన్ను కలవలేకపోయానని కూడా ఆమె గతంలో పేర్కొన్నారు.

'డీజే టిల్లు' ఫేమ్ విమల్ కృష్ణ దర్శకత్వంలో రాగ్ మయూర్ హీరోగా 'అనుమాన పక్షి' తెరకెక్కింది. ఈ చిత్రంలో తన పాత్ర గురించి వినగానే ఎలాంటి సందేహం లేకుండా ఒప్పుకున్నానని రాశి తెలిపారు. హీరోయిన్‌గా 148 సినిమాలు చేశానని, ఆ అనుభవంతో ఈ చిత్రం కచ్చితంగా విజయం సాధిస్తుంది ధీమాగా చెబుతున్నానన్నారు.

